

ఢిల్లీలో పార్లమెంట్ భవన్ హాలులో గృహ, పట్టణ వ్యవహారాల కమిటీ ఛైర్మన్, ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న కమిటీ సభ్యులు, అధికారులు

18వ వసంతంలోకి..
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ప్రకాశం బాపట్ల
బుధవారం 4 డిసెంబరు 2024 పేజీలు 8

# ఎస్‌జిటీలతో హైస్కూల్ ప్లస్ బోధన?!

## టీచర్లు లేక ఐదు నెలలుగా విద్యార్థుల అవస్థలు

## డీఈవో కిరణ్‌కుమార్ తనిఖీతో హైస్కూల్ ప్లస్‌కు టీచర్లు

కొత్తపట్నం, మేజర్‌న్యూస్: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను2024 విద్యా సంవత్సరానికి హైస్కూల్ ప్లస్‌గా ఉన్నతీకరణ చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఇంటర్మీడియట్ చదువుకోవడానికి అవకాశం కల్పించింది. అయితే వారికి సబ్జెక్టుల బోధనకు మాత్రం ప్రత్యేకంగా లెక్చర్లను నియమించకుండా ఎస్‌జిటిలు, సర్ప్లస్‌లో ఉన్న స్కూల్ అసిస్టెంట్లుతో బోధించడం ఎంతవరకు సమంజసమనీ తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. కొత్తపట్నం హైస్కూల్లో జూలై 1 నుండి సెక్షన్‌కు 40 చొప్పున ఎంపీసీ సీఈసీ రెండు గ్రూపులను



మంజూరు చేసింది. ఒక్కొక్క గ్రూపునకు సుమారు 34 మంది విద్యార్థులు ఉన్నారు. వీరికి పాఠాలు బోధించడానికి ఆగస్టు ఒకటి నుండి ప్రభుత్వం వర్క్ అడ్జస్ట్మెంట్ కింద సర్ప్లస్‌లో ఉన్న ఎస్‌ఏలను, ఎస్జీటీ ఉపాధ్యాయులను ఎనిమిది మందిని ఆగస్టు 1న విధుల్లో చేరాలని అప్పటి జిల్లా విద్యాశాఖాధికారి డి.సుభద్ర ఉత్తర్వులు జారీ చేశారు. తెలుగు ఫిజిక్స్ సివిక్స్ ఇంగ్లీష్ గణితం సబ్జెక్టులకు మాత్రమే ఉపాధ్యాయులు చేరి మిగిలిన ఎకనామిక్స్ కామర్స్ కెమిస్ట్రీ సబ్జెక్టులు బోధించాల్సిన ఎస్జీటీలు మాత్రం చేరలేదు. అప్పట నుండి ఐదు నెలలుగా కెమిస్ట్రీ కామర్స్ ఎకనామిక్స్ సబ్జెక్టులు జరగలేదు. దీంతో విద్యార్థులు అవస్థలు పడ్డారు. ఈనెల 22న నూతనంగా బాధ్యతలు చేపట్టిన జిల్లా విద్యాశాఖాధికారి ఏ.కిరణ్ కుమార్ కొత్తపట్నం హైస్కూల్‌ను సందర్శించారు. ఆ సమయంలో

మిగతా 3లో



12 లో...

# దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

## ప్రభుత్వ పథకాలతో ఆర్థిక చేయూత

## అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవంలో కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా

# సీఎం పర్యటన విజయవంతానికి కృషి చేయాలి: కలెక్టర్

బాపట్ల, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి పర్యటనను జయప్రదం చేయడానికి అధికారులు శక్తివంచన లేకుండా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనపై జిల్లా అధికారులతో మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లో ఆయన సమావేశం నిర్వహించారు. సీఎం పర్యటన ఏర్పాట్లపై అధికారులకు కేటాయించిన బాధ్యతలు సమర్థంగా నిర్వర్తించాలని చెప్పారు. మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులను ఘనంగా ఆహ్వానించే ప్రక్రియను ఐదవ తేదీన ప్రారంభించాలన్నారు. సీఎం వచ్చే హెలీప్యాడ్ ప్రాంగణానికి





ప్రతిష్టమైన భద్రత కల్పించాలన్నారు. పాఠశాలకు నాలుగు గేట్లు ఉన్నందున ఇతరులు లోపలికి రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాఠశాల ప్రాంగణంలోకి రాగానే ఎక్కడికి వెళ్లాలి, సీఎం వచ్చే మార్గాలకు సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. 919 మంది విద్యార్థులు ఉండగా, వారితోపాటు తల్లిదండ్రులు మాత్రమే కార్యక్రమానికి హాజరయ్యేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. అరటి తోరణాలు ఏర్పాటు చేయాలన్నారు. విద్యార్థుల సమగ్ర ప్రగతి పత్రాలపై తల్లిదండ్రులతో చర్చించే అంశానికి ఎలాంటి విఘాతం ఏర్పడకుండా చూడాలన్నారు. తల్లిదండ్రులతో ఉపాధ్యాయులు నిర్వహించే సమావేశంలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి హాజరవుతారని వివరించారు. విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. సీఎం పర్యటన

మిగతా 3లో

# 'ఖేలో ఇండియా' నిర్వహణకు చర్యలేవి

## పార్లమెంట్‌లో ఒంగోలు ఎంపి మాగుంట ప్రశ్న

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్‌లో ఖేలో ఇండియా పథకం నిర్వహణకు తీసుకుంటున్న చర్యలేవని ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రశ్నించారు. దేశం, రాష్ట్రంలో ఖేలో ఇండియా (క్రీడల) పథకం కింద క్రీడల మౌలిక సదుపాయాలు, సెంటర్లు, స్టేడియాలు వివరాలు, కేటాయించిన, వాడిన నిధులు, నిర్మాణాలకు, పెంపునకు కేంద్ర ప్రతిపాదనలు గురించి మాగుంట అడిగిన ప్రశ్నకు కేంద్ర యువజన వ్యవహారాల, క్రీడల శాఖ మంత్రి డా. మన్సుక్ మాండవీయ వివరణ ఇచ్చారు. క్రీడల



అభివృద్ధి, సమూహిక భాగస్వామ్యం, ప్రతిభను ప్రోత్సహించడం ఖేలో

మిగతా 3లో

# భూ కబ్జాలు, ఆక్రమణలపై ఉక్కుపాదం మోపాలి

## ప్రజల ఫిర్యాదులకు శాశ్వత పరిష్కారం చూపాలి

## వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అధికారులకు ఆదేశం

ఒంగోలు, మేజర్‌న్యూస్ : భూ కబ్జాలు, ఆక్రమణలపై ఉక్కుపాదం మోపాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. రెవెన్యూ, హైకోర్టు కేసులు, 'మీకోసం' అర్జీల పరిష్కారంపై మంగళవారం ఆమె కలెక్టరేట్ నుంచి జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణతో కలిసి సబ్ కలెక్టర్, ఆర్.డి.ఓలు, తహశీల్దార్‌లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రెవెన్యూకు సంబంధించి గ్రీవెన్స్, పత్రికా కథనాలతో పాటు సుమోటోగా ఆయా అంశాలను చేపట్టి వాటి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు. ప్రభుత్వ, ప్రైవేటు, అసైన్డ్ భూముల కబ్జా, ఆక్రమణలకు సంబంధించి



వస్తున్న ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించాలని కలెక్టర్ చెప్పారు. ఆ భూముల స్వభావాన్ని బట్టి బాధ్యులకు చట్ట ప్రకారం నోటీసులు ఇచ్చి కాపాడాలన్నారు. కేవలం నోటీసులు ఇచ్చి సరిపెట్టుకోరాదని, ఆ సమస్యలకు సహేతుకమైన పరిష్కారం చూపాలని స్పష్టం చేశారు. కుటుంబ సమస్యలను భూకబ్జాలుగా చూపి రెవెన్యూ సమస్యలుగా పేర్కొన వద్దన్నారు. ఈ నెలలో రెవెన్యూ సదస్సులను నిర్వహించాలని ప్రభుత్వం సిద్ధపడుతున్నందున ఇప్పటికే నిర్వహించిన గ్రామ సభలలో వచ్చిన అర్జీలను ఆన్లైన్ చేసి సత్వరమే పరిష్కరించాలన్నారు. రెవెన్యూ సమస్యల పరిష్కారానికి సర్వేయర్లు ప్రత్యేక శ్రద్ధ పెట్టి పనిచేయాలని స్పష్టం చేశారు.

### సంయుక్త తనిఖీలతో పురోగతి

జిల్లాలో నుంచి

మిగతా 3లో

## క్యాన్సర్ బాధితురాలకు ఫ్రెండ్స్ చేయూత



బాపట్ల టౌన్, మేజర్ న్యూస్: అనారోగ్య పేదలకు ఆపన్న హస్తం అందించడానికి ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఎల్లప్పుడు ముందుంటుందని ఆర్గనైజేషన్ గౌరవ అధ్యక్షుడు వేజెండ్ల శ్రీనివాసరావు చెప్పారు. బాపట్ల పట్టణంలోని 31 వ వార్డు నరాల శెట్టి పాలెం కు చెందిన కొలగాని అనూష అనే మహిళ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ చికిత్స నిమిత్తం ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతుండగా విషయాన్ని తమ ఆర్గనైజేషన్ దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. వెంటనే ఆర్గనైజేషన్ సభ్యులు ఆమోదంతో బాధిత మహిళకు ఆర్థిక సాయం అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ సువర్ణ రాజు, సభ్యులు, తన్నీరు గోపి, బండి శ్రీనివాసరావు, విన్న కోట శ్రీనివాసరావు, ఏల్చూరి శివ తదితరులు పాల్గొన్నారు.

## రంగనాథ స్వామి సేవలో మాజీ ఎమ్మెల్యే ఉడుముల దంపతులు



పొదిలి, మేజర్‌న్యూస్: కంభం మాజీ ఎమ్మెల్యే,వైస్సార్సీపీ సీనియర్ నాయకులు ఉడుముల శ్రీనివాసులు రెడ్డి ఆయన ధర్మపత్ని మాజీ ఎంపీపీ నారాయణమ్మ లు తమిళనాడు లోని శ్రీరంగప ట్నం రంగనాథ స్వామి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలులో పాల్గొన్నారు. వీరితోపాటు మాజీ ఎంపీపీ ఉడుముల రామనారాయణ రెడ్డి ధర్మపత్నిలు ఉన్నారు.

## ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలి



అద్దంకి, మేజర్‌న్యూస్: ఇళ్ల నిర్మాణాలను త్వరతగతిన పూర్తి చేయాలని ఎంపీడీవో బి. శింగయ్య అన్నారు. మండలంలోని కలవకూరు సచివాలయం పరిధిలో అసంపూర్తిగా మిగిలి ఉన్న ఇళ్ల నిర్మాణాలను హౌసింగ్ ఎఇ కిరణ్ తో కలిసి మంగళవారం పరిశీలించారు. ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేసుకోవలసినదిగా లబ్దిదా రుల కు సూచించారు. అలాగే హౌసింగ్ నుండి పెండింగ్ బిల్లులు ఏమైనా ఉన్నాయా అన్న విషయాన్ని వాకబు చేసారు.

## అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం వేడుకలు



సిఎస్ పురం, మేజర్‌న్యూస్: మండలకేంద్రమైన సిఎస్ పురంలోని మండల విద్యావనరుల కేంద్రం నందు అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం వేడుకలను కోవిలంపాడు యూత్ ఫోర్స్(కెవైఎఫ్)ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అధికారులు కేక్ కటింగ్ చేసి స్థానిక భవిత కేంద్రంలోని పిల్లలకు కెవైఎఫ్ సహకారంతో వివిధ పోటీలు నిర్వహించి బహు మతులు అందజేశారు. అనంతరం అధికారులు మాట్లాడుతూ సమాజంలో వికలాంగులను గౌరవించడం ప్రతిఒక్కరి భాధ్యత అని అదేవిధంగా వికలాంగులు అన్నిరంగాల్లో అభివృద్ధి చెందడానికి కృషిచేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఒ యం.రంగసు బ్బారాయు డు, ఎంఇఓలు ఆర్.కొండారెడ్డి, జె.ప్రసాద రావు, ఉపా ధ్యాయులు, భవిత కేంద్రం సిబ్బంది, కోవిలం పాడు యూత్ ఫోర్స్ ప్రతినిధులు, పిల్లలు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బకాయిలపై దృష్టి సారించండి: కలెక్టర్



బాపట్ల, మేజర్‌న్యూస్: పి జి ఆర్ ఎస్ లో వచ్చే ప్రతి అర్జీని అధికారులు నిశిత పరిశీలనతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి ఆదేశించారు. పి జి ఆర్ ఎస్ (ప్రజా సమస్యల పరిష్కార వేదిక) అమలు తీరుపై జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులతో మంగళవారం వీక్షణ సమావేశం ద్వారా కలెక్టర్ సమీక్షించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయానికి ఫిర్యాదు చేసిన అర్జీలకు అధిక ప్రాధాన్యత నివ్వాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి అర్జీని గడువులోగా పరిష్కరించాలని అధికారులకు మార్గనిర్దేశం చేశారు. గడువు దాటితే ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.అర్జీలు పునరావృతం కాకుండా అధికారులు నాణ్యతతో సమస్యలను పరిష్కరించాలని చెప్పారు.నీటి తీరువా పన్ను వసూలు లక్ష్యం మేరకు సేకరించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న బకాయిలపై అధికారులు దృష్టి సారించాలన్నారు. వి ఆర్ ఓ లకు లక్ష్యాలు నిర్దేశించి వసూలు చేయాలన్నారు. అందుకోసం అధికారులు ప్రణాళికలు రూపొందించుకోవాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్,జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, బాపట్ల, చీరాల, రేపల్లె ఆర్డీవోలు పి గ్లోరియా, చంద్రశేఖర్, రామలక్ష్మి, జిల్లా అధికారులు మండల స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాలు వద్దు ఆరోగ్య జీవితం ముద్దు: సిఐ




బాపట్ల, మేజర్‌న్యూస్: మాదకద్రవ్యాలు లాంటి మత్తు పదార్థాలు సారా గంజాయి వంటి మత్తు పదార్థాలకు విడనాడి ఆరోగ్యవంతమైన జీవితం అలవర్చుకోవాలని అన్నారు సిఐ గీతిక పాలపర్తి. బాపట్ల జిల్లా ప్రొహిబిషన్ , ఎక్సైజ్ డిపార్ట్మెంట్ సారా, డ్రగ్స్, వంటి మాదకద్రవ్యాల రహిత ఆంధ్ర ప్రదేశ్ దిశగా యువత మేలుకో భవితను మలుచుకో డ్రగ్స్ ను వదులుకో అన్న సంకల్పంతో గంజాయి, హెరాఫీషు, సారా, కొకైన్, హెరాయిన్ వంటి మత్తు పదార్థాలకు ప్రజలు బానిసలు కావద్దంటూ మెరుగైన సేవలు కోసం ప్రొహిబషన్ , ఎక్సైజ్ శాఖ తో చేతులు కలుపుదాం డ్రగ్స్, సారాకు వ్యతిరేకంగా పోరాడుదాం అని పిలుపునిచ్చారు ప్రొక్యూషన్, ఎక్సైజ్ బాపట్ల సిఐ పాలపర్తి గీతిక. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రొహిబిషను, ఎక్సైజ్ బాపట్ల జిల్లా లోని బాపట్ల, రేపల్లె, వేమూరు, నగరం, చీరాల, పర్చూరు, అద్దంకి ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గంజాయి అమ్మేవారి పై నిఘా ఉంచటం , పాత గంజాయి ముద్దాయిలను తహశీల్దార్ వద్ద బైన్డోవర్ చేయటం, రైల్వేస్టేషన్, బస్టాండ్ వంటి అనుమానిత ప్రదేశాలలో గంజాయి అమ్మకాల గురించి దాడులు నిర్వహించి గంజాయి ని సేవించటం వలన కలుగు హాని గురించి పాఠశాల, కాలేజీ ల నందు అవగాహన కల్పించారు. ఇప్పటివరకు బాపట్ల జిల్లా లో మొత్తము 22 కేసు లు నమోదు చేసి 5 గురు ముద్దాయిలను అరెస్ట్ చేసి 465 కేజీల గంజాయిని స్వాధీన పరుచుకున్నామన్నారు.

# ఎయిడ్స్ వ్యాధిపై విద్యార్థులకు రంగోలి పోటీలు



రేపల్లే, మేజర్‌న్యూస్: ఎయిడ్స్ వ్యాధి పట్ల ప్రజలలో చైతన్యం పరచడంలో ఏబీఆర్ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఎంతగానో కృషి చేశారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి సి రవిచంద్ర కుమార్ అన్నారు. మంగళవారం స్థానిక శ్రీ ఏ బి ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల రెడ్ రిబ్బన్ క్లబ్ ఆధ్వర్యంలో కమిషనరేట్ అఫ్ కాలేజీయేట్ వారి ఆదేశాల మేరకు ప్రపంచ ఎయిడ్స్ డే వారోత్సవాలలోభాగంగా కళాశాలలో విద్యార్థులు మానవహారంగా నిలబడి ఎయిడ్స్ వ్యాధిని నివరించాలి అని పిలుపు నిచ్చారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ గత వారం రోజుల నుంచి విద్యార్థులు వివిధ అంశాలు తీసుకొని రేపల్లె పట్టణ ప్రజలని చైతన్య పరుస్తూ అవగాహనా కార్యక్రమాలు చెపట్టారు అని తెలిపారు.రెడ్ రిబ్బన్ క్లబ్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎమ్. బుజ్జి బాబు మాట్లాడుతూ ప్రపంచ ఎయిడ్స్ డే సందర్భంగా విద్యార్థులకు కళాశాల ప్రాంగణంలో రంగోలి పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రథమ విజేతలుగా ఎమ్. సుప్రియ, మహా లక్ష్మి, ద్వితీయ విజేతలగా శ్రీవల్లి, మానస తృతీయ బహుమతి శైలజ కు లభించింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు బి.కోటేశ్వరరావు, డాక్టర్ వి. వి రవీంద్ర, డాక్టర్ ఎమ్. దాసు, కే.బాలగురవయ్య,విద్యార్థిని విద్యార్థులు పాల్గన్నారు.

# మత్తు పదార్థాలతో జీవితం నీ నాశనం చేసుకోవద్దు: బి.వెంకటేశ్వర్లు



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: మత్తు పదార్థాల వ్యాసనంతో మనిషి జీవితం నాశనం అవుతుంది అని బాపట్ల జిల్లా అసిస్టెంట్ ప్రొహిబిషన్, ఎక్సైజ్ సూపరిడెంట్ బి. వెంకటేశ్వర్లు అన్నారు. చెరుకుపల్లి మండలం లోని పొన్నపల్లి గ్రామంలో గీతం జూనియర్ కళాశాలలో మంగళవారం ఎక్సైజ్ అధికారులు ఆదేశాలతో గంజాయి, ఇతర మాదకద్రవ్యాలపై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ యువతీ ,యువకులు మత్తు పదార్దల మోజులో పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు.మనిషిని అన్నివిధాల పిల్చి పిప్పి చేసే దూరాలవాట్లకు వీలు అయిన%శీ%త దూరంగా వుండాలి అని పేర్కొన్నారు.మాదకద్రవ్యాలతో తమ జీవితాలనే కాక సమాజంని నాశనం చేస్తాయని తెలిపారు.కనుక మనందరి లక్ష్యం SAY NO TO DRUGS అనే నినాదం కావాలి అని అన్నారు.అదేవిదంగా "డ్రగ్స్‌ని తరిమేద్దం, ఆరోగ్యకర సమాజాన్ని నిర్మిద్దాం " అనే నినాదాన్ని అందరిలోకి తిసుకేల్ధమని విద్యార్థులందరి చేత ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమములో నగరం ప్రొహిబిషన్ , ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ శ్రీరామ్ ప్రసాద్, సిబ్బందితో పాటు గీతం జూనియర్ కళాశాల విద్యార్దిని విద్యార్థులు,అధ్యాపక బృందం పాల్గొన్నారు .

## విద్యార్థులకు పుస్తకాలు వితరణ చేసిన రజని



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం టౌన్ మునిసిపల్ ఎలిమెంట్రీ స్కూల్ లో జరిగిన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం కార్యక్రమం సందర్భంగా కార్యక్రమం లో బండ్రెడ్డి రజని పిల్లలకు మానసిక దైర్యం ఉండాలని చెప్పి, బాగా చదువుకోవాలి అని చెప్పి వారికి పుస్తకాలు, పెన్స్ అందచేయటం జరిగినది.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బధిరుల ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు కిట్లు పంపిణీ



బాపట్ల, మేజర్‌న్యూస్: అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం పురస్కరించుకొని బదిరుల ఆశ్రమ పాఠశాలలో భావపురి సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విద్యార్థుల (94)కు బిస్కెట్ ప్యాకెట్లు పెన్నులు, పెన్సిల్స్, సబ్బులు, దువ్వెన రబ్బరు ప్యాకెట్స్ మంగళవారం విద్యార్థులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బాపట్ల జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు జీ.వి. బ్రహ్మం, ప్రాంతీయ అధ్యక్షులు శ్రీహరి రావు, సెక్రటరీ జె.వి. కృష్ణారావు, కోశాధికారి.బొలగాని వెంకటేశ్వర్లు, జీవి సుబ్రహ్మణ్యం,కాళిదాసు, వీరభద్రయ్య, రామనారాయణ పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: సైబర్ నేరాలపట్ల విద్యార్థినీ విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని నిజాంపట్నం ఎస్సై కే. తిరుపతిరావు విద్యార్థులకు సూచించారు. జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు మండల కేంద్రంలో ఉన్న జిలా పరిషత్ హై స్కూల్లో మంగ ళవారం విద్యార్థులకు సైబర్ నేరాలు మరియుఈవ్-టీజింగ్, హెల్మెట్ లేని ప్రయాణం యొక్క ప్రాధాన్యత, రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలు గురించి విద్యార్థులకు అవగాహనకల్పించారు ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# ఈ పంట నమోదుతోనే ప్రభుత్వ పథకాలు



అద్దంకి, మేజర్‌న్యూస్: ఈ పంట నమోదు తోనే ప్రభుత్వ పథకాలు వర్తిస్తాయని మండల వ్యవసాయాధికారి కొర్రపాటి వెంకటకృష్ణ తెలిపారు. వెంకటాపురం మరియు విప్పర్లవారి పాలెం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. కార్యక్రమం లో వ్యవసాయాధికారి మాట్లాడుతూ రబీ సీజన్ లో సాగు చేసిన అన్ని పంటలు ఈ పంట నమోదు చేసుకోవాలని ఈ పంట నమోదు చేసుకున్నవారికి మాత్రమే ప్రభుత్వ మద్దతు ధర, పంటల భీమా, వడ్డీ రాయితీ, అన్నదాత సుఖీభవ, పంట రుణాలు, ఇన్పుట్ సబ్సిడీ వంటి పథకాలు వర్తిస్తాయన్నారు. శనగ, మొక్కజొన్న, మినుము సాగు చేసిన రైతులు ఈ నెల 15 లోపు పంటల భీమా చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమం లో గ్రామ వ్యవసాయ సహాయకులు సీత, సర్పంచ్ పాకనాటి అంజిరెడ్డి, బోనిగల శాంతమ్మ, పంచాయితీ సెక్రటరీ జ్యోత్న తదితరులు పాల్గొన్నారు.

# విద్య ద్వారానే విభిన్న ప్రతిభావంతులకు గుర్తింపు



పంగులూరు, మేజర్ న్యూస్: విభిన్న ప్రతిభావంతులు కృషితో మంచి విద్యను అభ్యసించడం ద్వారా సమాజంలో ఉన్నతులుగా ఎదుగుతారని పంగులూరు మండల విద్యాశాఖ అధికారి జి వీరాంజనేయులు అన్నారు. ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం సందర్భంగా స్థానిక భవిత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎంఈఓ వీరాంజనేయులు. పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలలోపు విభిన్న ప్రతిభావంతుల పిల్లలందరూ సమగ్ర శిక్ష వారు అందిస్తున్న వివిధ రకాల అలవెన్సులు ఉపకరణాలు, ఫిజియోథెరపీ లాంటి సదుపాయాలను వినియోగించుకుంటూ, మేము కూడా అందరు విద్యార్థులు లాగానే పోటీ పడతాము అని సమాజానికి తెలియపరచాలని కోరారు. అలాగే స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ జి.శ్రీనివాసరావు మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతులకు పదవ తరగతి తర్వాత విద్యార్థులకు అవసరమైన బ్యాంకు లోన్లు స్టేట్ బ్యాంక్ వారు అందిస్తారని తెలిపి తెలియపరిచారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జై పంగులూరులో పని చేయుచున్న స్పెషల్ ఎడ్యుకేటర్ బి.భాస్కరమూర్తి విభిన్న ప్రతిభా వంతులకు సమగ్ర శిక్ష వారు అందిస్తున్న వివిధ పథకాలు. పదవ తరగతి విద్యార్థులకు పరీక్షలలో వచ్చు రాయితీలు అలవెన్సు తదితర విషయాలు గురించి విశదపరిచారు. విభిన్న ప్రతిభావంతులకు నిర్వహించిన ఆటల పోటీలకు హైస్కూల్ సైన్స్ ఉపాధ్యాయులు చెన్నుపాటి వసుంధర దేవి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో భవిత సెంటర్ ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ రిసోర్స్‌పర్సన్ పి.యోహన్, అరుణ హైస్కూల్ ఉపాధ్యాయులు స్వర్ణ దుర్గ వెంకట వరప్రసాద్, బ్యాంక్ అసిస్టెంట్ జోసఫ్, స్థానిక పాఠశాల ఉపాధ్యాయురాలు లలితకుమారి, మండలం నుంచి విభిన్న ప్రతిభావంతుల విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పల్లెపోగు కోటమ్మపై దాడి చేసిన దుండగుల్ని అరెస్టు చేయాలి:దారా అంజయ్య



ఒంగోలు, మేజర్‌న్యూస్: మాదిగ కులస్తులు పల్లెపోగు కోటమ్మ తదితరులపై దాడి చేసిన వైసిపి పార్టీ నాయకులు పెద్దిపోతుల బ్రహ్మారెడ్డి, నానిలను అరెస్టు చేయాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దారా అంజయ్య డిమాండ్ చేశారు. మంగళవారం బాధితులను విచారించేందుకు ఒంగోలు రిమ్స్‌కు వచ్చిన దర్శి డిఎస్పితో దారా అంజయ్య మాట్లాడారు. ఈ సందర్భంగా దారా అంజయ్య మాట్లాడుతూ దర్శి మండలం, కొర్లమడుగులో పెద్దిపోతుల బ్రహ్మారెడ్డి దగ్గర చిన్న కోటమ్మ భర్త ఏలియా 5 ఏళ్ళ క్రితం వ్యవసాయ ఖర్చుల నిమిత్తం కొంత డబ్బు తీసుకున్నారన్నారు. ఈ క్రమంలో ఇరువురి మధ్య ఘర్షణ జరిగిది. ఈ దాడిలో గాయపడిన చిన్న కోటమ్మను దర్శి ప్రభుత్వ హాస్పిటల్లో చేర్పించారన్నారు. మెరుగైన వైద్యం కోసం ఒంగోలు రిమ్స్కు తరలించారు అన్నారు. ఈ ఘటనపై దర్శి పోలీస్ స్టేషన్ లో క్రైమ్ నెంబర్ 304/24 ఎస్సీ ఎస్టీ కేసుగా నమోదు అయిన క్రమంలో బాధితులను విచారించేందుకు రిమ్స్‌కు వచ్చిన దర్శి డి.ఎస్.పి బాధితుల నుండి స్టేట్మెంట్లు రికార్డ్ చేశారు. కొర్లమడుగులో అండలేని మాదిగలపై దాడి చేసిన వైసిపి నాయకులు బ్రహ్మారెడ్డి, నానిలను అరెస్టు చేయకుంటే మాల మహానాడు ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని అంజయ్య డీఎస్పీకి తెలిపారు.

## దివ్యాంగుల సమస్యలను పరిష్కరించండి

చీమకుర్తి, మేజరన్యూస్: అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని చీమకుర్తి పట్టణ దివ్యాంగ సమస్య వారి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగినది ఈ సమావేశంలో దివ్యాంగుల హక్కుల గురించి ప్రభుత్వం కల్పిస్తున్న పెన్షన్ గురించి ప్రభుత్వ స్థలాల గురించి మరియు ఉచిత ఇంటి నిర్మాణం గురించి ప్రభుత్వం దృష్టి సారించాలని అర్హత ఉన్న వాళ్ళకి ఉపాధి అవకాశాలు కల్పించాలని ప్రభుత్వానికి విన్నవించుకున్నారు దివ్యాంగులకు ప్రత్యేక రేషన్ కార్డులు కల్పించాలని బస్సు ప్రయాణంలో పూర్తి ఉచిత పాసు సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో చీమకుర్తి పట్టణ దివ్యాంగుల సమాఖ్య అధ్యక్షుడు షేక్ మహమ్మద్ రఫీ, కార్యదర్శి వెంకట్రావు దివ్యాంగులు జయమ్మ రవి ప్రసాద్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.





## దివ్యాంగులు ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్లాలి: డివైఈవో

కందుకూరురూరల్, మేజర్ న్యూస్ : దివ్యాంగులు ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్లాలని కందుకూరు ఉప విద్యాశాఖాధికారి ఎం. వెంకట జానకీ రామ్ సూచించారు. మంగళవారం స్థానిక భవిత కేంద్రంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఎంఈవో కె. సుబ్బారెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డిప్యూటి ఈవో జానకీ రామ్ మాట్లాడుతూ దివ్యాంగులు వికలాంగత్వాన్ని జయించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. మండల విద్యాశాఖాధికారి బి.అజయ్‌బాబు పాల్గొని మాట్లాడుతూ దివ్యాంగులమని నిరుత్సాహపడొద్దని, వికలత్వం అనేది శరీరానికే తప్ప మనస్సుకు, ఆలోచనకు కాదని నిరూపించాలని సూచించారు. కందుకూరు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వి.వి సుబ్బారావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ దివ్యాంగులకు హక్కులు-చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల లీగల్ సర్వీసెస్ కమిటీ సభ్యులు, సీనియర్ న్యాయవాదులు పి.సంపత్ కుమార్, ఎం.మనోహర్, శ్రీధర్, ప్రధానోపాధ్యాయులు ఎం. నరసింహమూర్తి, కె.శ్రీదేవి, ఆర్.వేదవతి, ఐఈడిఎస్ఎస్ ఏసుదాసు, ఐఈఆర్టీలు కూనం ఉదయలక్ష్మీ, ఆర్ కోటేశ్వరరావు, సిఆర్పీలు ఎం. వెంకట రమణారెడ్డి, శ్రీనివాసరావు, ప్రతిభ, ఎంఆర్సీ సిబ్బంది కీర్తి, రాగమ్మ, శ్రీలక్ష్మి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, దివ్యాంగ విద్యార్థులు పాల్గొన్నారు.

## స్కూలుకు కూలింగ్ వాటర్ క్యాన్స్ బహుకరణ



చీమకుర్తి, మేజరన్యూస్: మండలంలోని దేవరపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం 2013, 2014 పదవ తరగతి పూర్వ విద్యార్థుల సహకారంతో పాఠశాల విద్యార్థులందరికీ మంచినీటి సౌకర్యార్థం కూలింగ్ వాటర్ కాన్స్ 10 బహుకరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాస్కర శాస్త్రి, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు దాసరి మురళి గోపి, మహేంద్రా, అశోక్ బ్రహ్మయ్య నాగశివ అంజలి ,మౌనిక ,చాందిని తదితరులు పాల్గొన్నారు.

## అగ్రహారం మేజర్‌లోకి పశువుల వ్యర్థాలు



చీమకుర్తి, మేజరన్యూస్: చీమకుర్తి శివారు లోని సూర్యనగర్‌లో అగ్రహారం మేజర్‌కు పశువులు వ్యర్థాలతో వదులుతున్నారని ఉద్దీన్తో రైతులు, ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. కావున పశువులు వ్యర్థాలు రోడ్డు మీదకు వదులుతున్న వారిపై సాగర్ అధికారులు వెంటనే విచారించి, అట్టివార కఠిన చర్యలు తీసుకోవాలని సూర్య నగర్ కాలనీవాసులు కోరుతున్నారు.

## ఎస్‌జిటీలతో హైస్కూల్ ప్లస్ బోధన సరైనదేనా?



**మొదటి పేజీ తరువాయి** హైస్కూల్ ప్లస్ ప్రిన్సిపల్ ఎం.శ్రీదేవి మూడు సబ్జెక్టులు ఉపాధ్యాయులు చేరలేదని డీఈవో దృష్టికి తీసుకు వచ్చారు. ఎంఈఓ పద్మావతి కూడా ఈ విషయాన్ని చెప్పారు. స్పందించిన డీఈవో సంబంధిత మండల విద్యాశాఖ అధికారులకు ఫోన్ ద్వారా సమాచారం తెలిపి తక్షణమే రిలీవ్ చేయాలని ఆదేశాలు ఇచ్చారు. కేవలం ఇద్దరు ఉపాధ్యాయులు మాత్రమే ఈనెల 24న హై స్కూల్ ప్లస్ లో చేరారు. చీమకుర్తి మండలం పాటిమీద పాలెం ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఎస్జీటీ ఉపాధ్యాయుడు జాయిన్ కాలేదు. ఇలాంటి ఫోన్లు ఎన్నో వస్తుంటాయి, వాళ్లకంటే పెద్దవారితో ఫోన్లు చేయిస్తామంటూ భీష్మించుకుని కూర్చున్నారు. ఈ ప్రభుత్వంలో పదోన్నతి ఇవ్వలే గాని ఎస్జీటీలను ఇలా వర్క్ అడ్జస్టమెంట్ కింద ఉపయోగించడం సరికాదని ఉపాధ్యాయుల వాదన. సర్ ప్లస్‌లో ఉన్న ఉపాధ్యాయులు మాత్రం చేరడం జరిగింది. మా ప్రమేయం లేకుండా బలవంతంగా మా పాఠశాల నుండి కొత్తపట్నం హై స్కూల్ ప్లస్‌కు రిలీవ్ చేయడం పట్ల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత వైసిపి ప్రభుత్వం హయాంలో ఇంటర్మీడియట్ బోధించడానికి పీ జీటీలు నియమించి నెలకు 2500 అదనంగా పారితోషికం ఇవ్వడం జరిగింది. ఈ ప్రభుత్వంలో ఎలాంటి పారితోషికం లేకుండా హైస్కూల్ ప్లస్‌కు బలవంతంగా ఉపాధ్యాయులను రిలీవ్ చేయించి బోధించ మనడం సరైన పద్ధతి కాదని అంటున్నారు. పదోన్నతి కల్పించకుండా, పారితోషికం ఇవ్వకుండా ఎస్జీటీలను సర్ప్లస్‌లో ఉన్న స్కూల్ అసిస్టెంట్లను ఈ విధంగా సర్దుబాటు చేయడం పట్ల ఉపాధ్యాయులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మరో రెండు నెలల్లో పబ్లిక్ పరీక్షలు జరగనున్నాయి. ఉపాధ్యాయులు ఇప్పటికైనా వారికి కేటాయించిన స్థానంలో చేరి విద్యార్థుల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకుని పాఠ్యాంశాలు బోధించాలని మంచి ఫలితాలు రావాలని ఆ విధంగా కృషి చేస్తారని వారి తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నారు.

## భూ కబ్జాలు, ఆక్రమణలపై ఉక్కుపాదం మోపాలి

**మొదటి పేజీ తరువాయి** వెళ్తున్న జాతీయ రహదారుల నిర్మాణ పనులను సత్వరమే పూర్తిచేసేందుకు చర్యలు తీసుకోవాలని జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్.హెచ్.ఏ.ఐ) అధికారులకు కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా చెప్పారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం ఎన్.హెచ్.565, 216, 544(డి), (జి), 167(బి), 765, 340(సి)లకు సంబంధించిన నిర్మాణ పనుల పురోగతిపై సంబంధిత ప్రాజెక్ట్ డైరెక్టర్లు, ఆయా మండలాల తహశీల్దార్లతోనూ ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్‌తో కలిపి ఆమె సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్.డి.ఓ లక్ష్మీప్రసన్న, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు లోకేశ్వరరావు, వరకుమార్, సర్వే శాఖ సహాయ సంచాలకులు గౌస్ భాషా, ఒంగోలు, ఎస్.ఎన్ పాడు, కొండపి నియోజకవర్గాలలోని తహశీల్దార్లు, మండల సర్వేయర్లు పాల్గొన్నారు.

## సీఎం పర్యటన విజయవంతానికి కృషి చేయాలి: కలెక్టర్

**మొదటి పేజీ తరువాయి** కార్యక్రమంపై అధికారులు సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగాలన్నారు. పాఠశాలలో పారిశుధ్య కార్యక్రమాలు సమర్థంగా నిర్వహించాలన్నారు. చెత్తాచెదారం, వ్యర్థాలు ఎక్కడపడితే అక్కడ వేయకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థుల తల్లులకు రంగవల్లులు, తండ్రులకు టగ్గాఫ్ వార్ పోటీలు నిర్వహించాలన్నారు. ప్రతిరోజు విద్యార్థులకు తయారు చేసే మధ్యాహ్న భోజనాన్ని తల్లిదండ్రులకు వడ్డించాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సైతం ఇదే ఆహారంతో విద్యార్థులతో కలిసి భోజనం చేస్తారన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రుల కోసం 23 ఫుడ్ కౌంటర్లు ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ తుషార్ డూడి, జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా రెవెన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్, అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## 'ఖేలో ఇండియా' నిర్వహణకు చర్యలేవి

**మొదటి పేజీ తరువాయి** ఇండియా పథకం ముఖ్య లక్ష్యాలని, క్రీడా మైదానాల, కమ్యూనిటీ కోచింగ్ అభివృద్ధి, రాష్ట్ర స్థాయి కేంద్రాలు ఏర్పాటు, మహిళల క్రీడల ఏర్పాటు, క్రీడా పోటీలు నిర్వహణ, విలాంగుల క్రీడల ప్రోత్సహించుట, మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఖేలో ఇండియా కింద రూ. 112.44 కోట్లు మంజూరు కాగా, రూ.52.47 కోట్లు విడుదల చేయడం జరిగిందని తెలిపారు. పూర్తి సమాచారమంతా ఇంటర్నెట్‌లో ఉంచబడిందని తెలిపారు. క్రీడల అంశం రాష్ట్రాలకు సంబందించినది కనుక క్రీడల అభివృద్ధి, సెంటర్లు, కాంప్లెక్సులు, స్టేడియాల నిర్మాణం, వాటి నిర్వహణ గురించి రాష్ట్రాలే చూసుకుంటాయని, కేంద్రం సహకారం అందిస్తుందని తెలిపారు. కోరిన పనుల సంపూర్ణత, సాంకేతిక సాధ్యత, నిధుల లభ్యతపై ఆధారపడి రాష్ట్రాల ప్రతిపాదనలను కేంద్రం ఆమోదిస్తుందని తెలిపారు.

# సభ్యత్వ కార్యక్రమాన్ని బాధ్యతగా తీసుకోవాలి



అమృతలూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్:
తెలుగుదేశం పార్టీ సభ్యత్వ కార్యక్రమాన్ని బాధ్యతగా తీసుకుని పని చేయాలని వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు అన్నారు. అమృతలూరు మండలం తెలుగుదేశం పార్టీ విస్తృత స్థాయి సమావేశం మంగళవారం స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపం నందు జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి, వేమూరు శాసనసభ్యులు ఆనందబాబు పాల్గొని మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ భాద్యతగా తీసుకుని అత్యధిక మందికి అవకాశం ఇవ్వాలని కోరారు.పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికి గుర్తింపు లభిస్తుందని,ఆ బాధ్యత తాను తీసుకుంటానన్నారు.అలాగే త్వరలో జరగబోయే సాగునీటి సంఘాల ఎన్నికలు,సొసైటీ ఎన్నికలను అందరూ మాట్లాడుకుని ఏకగ్రీవాలు అయ్యే విధంగా చూసుకోవాలి తెలియచేసారు.ఈ కార్యక్రమం లో అమర్తలూరు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గోడపత్రికను ఆవిష్కరించిన మంత్రి అనగాని



రేపల్లే, మేజర్‌న్యూస్: యువత వారి నైపుణ్యాలును ప్రదర్శించడానికి యువజనోత్సవాలు చక్కటి వేదిక అని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రెవిన్యూ, రిజిస్ట్రేషన్ స్టాంప్స్ శాఖామాత్యులు అనగాని సత్యప్రసాద్ అన్నారు. భారత ప్రభుత్వం క్రీడా యువజన వ్యవహారాల మంత్రిత్వశాఖ నెహ్రూ యువ కేంద్ర గుంటూరు, శ్రీ వెలగపూడి రామ కృష్ణ మెమోరియల్ కాలేజ్ మత్తి శివ శంకరరావు ట్రస్ట్ వారి సంయుక్త అద్వర్యంలో ఈ నెల 06వ తారీఖున శ్రీ వెలగపూడి రామకృష్ణ మెమోరియల్ కాలేజ్, నగరం లో జరగనున్న బాపట్ల జిల్లా స్థాయి యువఉత్సవ్ 2024 సంబంధించిన గోడ పత్రికలను ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రెవిన్యూ, రిజిస్ట్రేషన్ స్టాంప్స్ శాఖామాత్యులు అనగాని సత్యప్రసాద్ ఆవిష్కరించారు. ఈ సందర్భముగా మంత్రి మాట్లాడుతూ యువత జాతీయ స్థాయి వరకు తమ ప్రతిభ ప్రదర్శించడానికి యువజనోత్సవాలు ఉపయోగపడతాయని అన్నారు. ఈ సందర్భముగా నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువ అధికారి కిరణ్మయి దేవిరెడ్డి మాట్లాడుతూ యువతకు భారత్ 2047 అనే థీమ్ తో పెయింటింగ్, రైటింగ్, మొబైల్ ఫొటోగ్రఫీ, ఉపన్యాస, సైన్స్ మేళా సాంస్కృతిక కార్యక్రమాలులో పోటీలు నిర్వహించనున్నామని గెలిచినా వారికి కాష్ ప్రైజ్ ప్రశంస పత్రాలు తో పాటు రాష్ట్ర జాతీయ స్థాయి పోటీలకు పంపబడతారని తెలిపారు. ఈ కార్యక్రమం లో మత్తి శివ శంకర రావు ట్రస్ట్ చైర్మన్ రేపల్లె నియోజక వర్గ జనసేన సమన్వయ కర్త (పీఓసి) మత్తి భాస్కరరావు పాల్గొన్నారు.

# లక్ష గృహాల గృహప్రవేశానికి పూర్తి చేయాలి: కలెక్టర్



బాపట్ల మేజర్ న్యూస్: రాష్ట్రంలో లక్ష గృహాల గృహప్రవేశం కార్యక్రమంలో భాగంగా జిల్లాకు ఇచ్చిన లక్ష్యాలు పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ వెంకట మురళి తెలిపారు. గృహప్రవేశాలపై మండల ప్రత్యేక అధికారులు, మండల స్థాయి అధికారులతో మంగళవారం వీక్షణ సమావేశం ద్వారా కలెక్టర్ సమీక్షించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి గృహ నిర్మాణ సంస్థ ద్వారా రాష్ట్రంలో ఒక లక్ష గృహాల గృహప్రవేశ కార్యక్రమాన్ని చేపడుతున్నారని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమం తేదీ 20.12. 2024 నుండి 30.12.2024 లోగా జరుగుతుందని అన్నారు. కార్యక్రమము జరిగే తేదీని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటిస్తారని అన్నారు. గృహప్రవేశములు చేయుటకు సిద్ధంగా ఉన్నటువంటి గృహాల లబ్ధిదారులలో ప్రతి నియోజకవర్గానికి ఐదుగురిని ఎంపిక చేయాలన్నారు. జిల్లాలోని ఆరు నియోజకవర్గాల నుండి 30 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఇంటి తాళాలు నేరుగా అందజేస్తారని అన్నారు. గృహ నిర్మాణ సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ వై వెంకటేశ్వరరావు, డి ఆర్ డి ఎ పి డి పి పద్మ, ఎస్ ఇ ఆర్ డబ్ల్యు ఎస్ ఎం అనంతరాజు, జిల్లాలోని మండల స్థాయి అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, డిప్యూటీ ఇంజనీర్లు, తదితరులు పాల్గొన్నారు.

# కానిస్టేబుల్‌ను అభినందించిన ఎస్పీ



బాపట్ల మేజర్ న్యూస్: శ్రీనగర్ లోని ఇండోర్ స్పోర్ట్స్ స్టేడియం నందు నవంబర్ 19 నుండి 21 వ తేది వరకు సెకండ్ ఆల్ ఇండియా పెన్ కాక్ సిలాట్ చాంపియన్ షిప్-2024 ను జాతీయ స్థాయిలో నిర్వహించడం జరిగింది. వీటిలో వివిధ విభాగాల నుండి సుమారు 1200 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. బాపట్ల జిల్లా కర్లపాలెం పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహించే వీరంకి నరేంద్ర పెన్ కాక్ సిలాట్ ఎబోవ్ 110 విభాగంలో పోటీ పడి కాంస్య పతకం సాధించాడు. జాతీయ స్థాయిలో జిల్లా పోలీస్ శాఖ ఖ్యాతిని చాటిన నరేంద్రను మంగళవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ తుషార్ డూడి అభినందించి మెడల్ తో సత్కరించి మెమెంటోను తన చేతులమీదుగా అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ శ్రీనగర్ లో జరిగిన సెకండ్ ఆల్ ఇండియా పెన్ కాక్ సిలాట్ చాంపియన్ షిప్-2024 ఎబోవ్ 110 విభాగంలో కర్లపాలెం కానిస్టేబుల్ కాంస్య పతకం సాధించి జిల్లా ఖ్యాతిని జాతీయ స్థాయిలో ఇనుమడింప చేయడం అభినందనీయమన్నారు. రాబోయే రోజులలో మంచి తర్ఫీదు పొంది అంతర్జాతీయ స్థాయిలో సత్తా చాటాలని ఎస్పీ ఆకాక్షించారు. జిల్లా పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బంది క్రీడలలో కూడా పాల్గొనాలని సూచించారు. క్రీడలు శారీరక ఆరోగ్యం, మానసిక దృఢత్వాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయన్నారు. క్రీడలలో మంచి ప్రతిభ కనబరిచిన వారిని ప్రోత్సహిస్తామని ఎస్పీ తెలిపారు.

# నారాయణస్వామి దేవస్థానం హుండీ ఆదాయం రూ.11,87,972లు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీమిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానం హుండీల ఆదాయం 11,87,972 రూపాయలు వచ్చినట్లు దేవస్థానం కార్యనిర్వాహణాధికారి గిరిరాజు నరసింహబాబు తెలిపారు. మంగళవారం దేవస్థానం ఆవరణలో దేవాదాయశాఖ అధికారి జి.ఏ.సత్యనారాయణ పర్యవేక్షణలో వ్యవస్థాపక ధర్మకర్త కొమ్మినేని చినఆదినారాయణ సమక్షంలో జరిగిన హుండీల లెక్కింపు కార్యక్రమంలో ప్రధాన హుండీ ద్వారా 10,06,781 అన్నదాన ఇతర హుండీల ద్వారా 1,81,972 రూపాయలు కలిపి 11,87,972 రూపాయలు రెండునెలల ఇరవై నాలుగు రోజులకుగాను వచ్చినట్లు ఇఓ నరసింహబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది, విశ్రాంత బ్యాంకు ఉద్యోగులు ఉన్నారు.

## తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో
# దివ్యాంగుల దినోత్సవం

రేపల్లే మేజర్‌న్యూస్: దివ్యాంగులు అన్ని రంగాలలో రాణించడం ఎంతో గర్వంగా ఉందని రాష్ట్ర మంత్రి అనగాని సత్య ప్రసాద్ సోదరులు అనగాని శివ ప్రసాద్ అన్నారు. మంగళవారం అంతర్జాతీయ 59వ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని అరుణశ్రీ దివ్యాంగుల సేవా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సంఘం అధ్యక్షులు జానం మురళి కృష్ణ మాట్లాడుతూ ఈ కార్యక్రమం నందు దివ్యాంగుల సమస్యలను తెలుసుకొని అధికారులు దృష్టికి తీసుకువెళ్లడం జరిగినదని అదేవిధంగా కొన్ని ప్రధాన డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అనగాని శివ ప్రసాద్ కు అందచేశామని తెలిపారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు జీవి నాగేశ్వరరావు, రాష్ట్ర వికలాంగుల సంఘం అధ్యక్షులు నీల జోజు బాబు, ఎన్‌ఆర్‌ఐ పర్చూరు శ్రీనాథ్, సంఘం సేవ తత్పరులు మేక రామకృష్ణ, భవిత స్కూల్ టీచర్ అనురాధ, విశ్రాంత ఉపాధ్యాయులు కొక్కిలగడ్డ శివశంకర్ రాజు, జిపిఎస్ వరప్రసాద్ రావు, సంఘం ప్రధాన కార్యదర్శి ఆలపాటి మధు సూదన్ రావు, సంఘం కోశాధికారి షేక్ ఖాదరవలి, సంఘం సభ్యులు దోవా గోపీనాథ్, ఎన్ ఓబులేశ్వరావు, వాలంటీర్లుగా షేక్ ఇమ్రాన్, షేక్ హకీమ్ బాబా పాల్గొన్నారు.

# పామూరు మేజర్ పంచాయతీకి మహర్దశ

- **పట్టణాభివృద్ధిలో ఉగ్ర మార్క్**
- **రూ.5 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం**




పామూరు, మేజర్‌న్యూస్: టిడిపి కూటమి కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాలతో పామూరు పట్టణ మేజర్ పంచాయతీకి మహర్దశ పట్టనుంది. నిన్నటి వరకు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న పామూరు పట్టణ మేజర్ పంచాయతీ అభివృద్ధికి టిడిపి కూటమి ప్రభుత్వం ఐదు కోట్లు విడుదల చేసింది. దాంతో దీర్ఘకాలికంగా అంతర్గతంగా ఉన్న రహదారులకు మోక్షం కలగబోతుంది. సిమెంట్ రోడ్లు, డ్రైనేజీలకు మహర్దశ కలగబో తుంది. ఇప్పటికే పనులు ప్రారంభమయ్యాయి. ఉగ్ర మార్కు చూపిస్తుండడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# భైరవకోనలో జలపాతం పరవళ్లు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పర్యాటక శైవక్షేత్రమైన భైరవకోన జలపాతం వద్ద సోమవారం నుండి కురుస్తున్న వర్షానికి నీరు అధికంగా రావడంతో ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. ఎత్తయిన కొండల నుండి పడుతున్న జలధారకు జలపాతం ఉధృతంగా ప్రవహిస్తూ శ్రీత్రిముఖ దుర్గభర్గులేశ్వరస్వామి దేవస్థానం ముందు జలకళ సందడి నెలకొన్నది. ఈ సందర్భంగా మంగళవారం ఉదయం భైరవకోన ఇఓ డి.వంశీకృష్ణారెడ్డి, స్థానిక యస్ఐ ఆర్.సుమన్, దేవస్థానం సిబ్బంది పరిస్థితులను సమీక్షించి భైరవకోన రహదారి మధ్యలో వాగులు వంకల వద్ద జలపాతం వద్ద నీటిప్రవాహం ఉధృతంగా ఉండటంతో భక్తులు పర్యాటకులు రాకుండా తగిన ఏర్పాట్లు చేసి భక్తులు పర్యాటకులు రావద్దని సూచించారు.

# ఇద్దరు అంతర జిల్లాల దొంగలు అరెస్టు



అద్దంకి మేజర్ న్యూస్. అద్దంకి పట్టణంలో జరిగిన భారీ దొంగతనంలో నిందితులను పోలీసులు మంగళవారం సాయంత్రం అరెస్టు చేశారు. వారి నుంచి రెండు కార్లు, నగదు,టీవీలు, చరవాణిలు, ఆయిల్ ఇంజన్ డబ్బాలు స్వాధీనం చేసుకున్నారు. ఆమేరకు చీరాల డీఎస్పీ ఎం.డి. మొయిన్ విలేకర్ల సమావేశంలో వివరాలు వెల్లడించారు. అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలంలోని అంకంపాలెం గ్రామానికి చెందిన కారుటూరి సూర్యతేజ 2019 నుంచి చెడు అలవాట్లకు బానిసై రాత్రి సమయాల్లో షట్టర్లను పగుల గొట్టి కార్లు, డబ్బులు,అమ్ముకునేందుకు ఉపయోగపడే వస్తువుల్ని దొంగిలించి, వాటిని అమ్ముకుంటూ జల్సాలు చేస్తుంటాడు. 20 కేసుల్లో నిందితులుగా ఉండి కుప్పం, రాజమండ్రి, చిత్తూరు, పశ్చిమగోదావరి, గుంటూరు అర్బన్, విజయవాడ జిల్లాల్లోని జైళ్లలో శిక్ష అనుభవించాడు. 2021లో గుంటూరు జైలులో ఉండగా గంజాయి కేసులో రిమాండ్ ఖైదీగా ఉన్నసమయంలో గుంటూరు పట్టణం స్వర్ణభారతినగర్ రెండో వీధికి చెందిన బెల్లంకొండ విజయకృష్ణతో పరిచయం ఏర్పడింది. గత నెల 9వ తేదీన కుప్పం జైలు నుంచి విడుదలైన..సాయిసూర్యతేజ, విజయకృష్ణతో కలిసి 13 నుంచి వరుస దొంగతనాలకు పాల్పడ్డారు. 13రోజుల వ్యవధిలో ఐదు జిల్లాల్లో ఎనిమిది దొంగతనాలకు పాల్పడ్డారు. ఇందులో కోవూరులో ఆల్టో కారు, దర్గామిట్టలో ఎలక్ట్రానిక్స్ దుకాణం, మంగళగిరిలో షిఫ్ట్ కారు, వినుకొండలో ఆటోమొబైల్స్ దుకాణం, పొదిలిలో ఎలక్ట్రికల్ దుకాణం, పర్చూరులో రెండుకిరాణా దుకాణాలు, రెండు చరవాణి దుకాణాల్లో దొంగతనాలు జరిగాయి. గతనెల 25వ తేదీన అద్దంకి పోతురాజు గండిలోని శ్రీరామ్ ఏజెన్సీలో షట్టర్ పగులగొట్టి దొంగతనాలకు పాల్పడ్డారు.

**చరవాణి ఆధారంగా కేసు దర్యాప్తు...**

నిందితుడు ఉపయోగించిన చరవాణి ఆధారంగా నేరపరిశోధన పూర్తి చేశారు. ఈ నేపథ్యంలో మంగళవారం సాయంత్రం నాలుగు గంటల సమయంలో కొంగపాడు డొంకవద్ద ఇద్దరు నిందితులు ప్రయాణిస్తున్న కార్లను అదుపులోకి తీసుకుని ప్రశ్నించగా ఎనిమిది నేరాలను అంగీకరించారు. ఈ ఎనిమిది నేరాల్లో కోల్పోయిన సొమ్ము విలువ 21.28 లక్షలు కాగా రికవరీలో రూ.18.14 లక్షల విలువైనవి స్వాధీనం చేసుకున్నారు. ఇందులో నగదు రూ.12.25 లక్షలు, రెండు కార్లు, టీవీలు, హోమ్ థియేటర్లు, చరవాణి, ఇంజన్ ఆయిల్ డబ్బాలు ఉన్నాయి. నేర పరిశోధనలో చాకచక్యంగా వ్యవహరించిన డీఎస్పీ ఎం.డి. మొయిన్, సీసీఎస్. డీఎస్పీ జగదీష్ నాయక్. అద్దంకి సీఐ.పి.కృష్ణయ్య, ఎస్ఐలు కమలాకర్, ఖాదర్ బాషా, ఎస్.కె.రఫీ, వినోద్, ఇతర సిబ్బందిని జిల్లా ఎస్పీ తుషార్ దుడి అభినందించారు. రివార్డు అందించనున్నట్లు డీఎస్పీ ప్రకటించారు.

# అటవీ ప్రాంతంలో నాలుగు సెల్ టవర్స్‌కు అనుమతి: కలెక్టర్



ఒంగోలు, మేజర్‌న్యూస్ : మార్కాపురం రెవెన్యూ డివిజన్ పరిధిలోని అటవీ ప్రాంతంలో ఆర్.ఓ.ఎఫ్.ఆర్ యాక్ట్ ననుసరించి సెల్‌టవర్స్ ఏర్పాటుపై మంగళవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా అధ్యక్షతన కలెక్టరేట్‌లోని జిల్లా కలెక్టర్ చాంబర్‌లో డి.ఎల్.సి మీటింగ్ జరిగింది. ఈ సమావేశంలో మార్కాపురం రెవెన్యూ డివిజన్ పరిధిలోని అటవీ ప్రాంతంలో సెల్ టవర్స్ ఆవశ్యకతపై సంబంధింత అధికారులతో జిల్లా కలెక్టర్ చర్చించి 4 సెల్ టవర్స్ ఏర్పాటుకు అనుమతులు ఇవ్వడం జరిగింది. ఈ సమావేశంలో మార్కాపురం డివిజన్ డి.ఎఫ్.ఓ సందీప్ కృపాకర్, శ్రీ శైలం ఐటిడిఎ పిఓ వెంకట శివ ప్రసాద్, జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారి వరలక్ష్మి, బిఎస్ఎన్ఎల్ అధికారులు, కమిటీసభ్యులు పాల్గొన్నారు.

# విభిన్న ప్రతిభవంతులకు టిడిపి అండ

## నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి



దర్శి మేజర్‌న్యూస్: రాష్ట్రంలోనే విభిన్న ప్రతిభవంతులకు తెలుగుదేశంపార్టీ అండగా నిలుస్తుందని దర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా గొట్టిపాటి లక్ష్మి శుభాకాంక్షలు తెలిపారు. విభిన్న రంగాల్లో ప్రతిభాపాటవాలు చాటుతున్న విభిన్న ప్రతిభావంతులకు మొదటి నుంచీ తెలుగుదేశం పార్టీ అండగా ఉంటోంది. త్రిచక్ర మోటారు వాహనాలు, ఆర్థిక ఆసరా అందించాం. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దివ్యాంగుల పింఛన్ రూ.6000కి పెంచాం. దివ్యాంగులను అన్ని విధాలా ఆదుకుంటాం. అవకాశాలు అందిపుచ్చుకుని అన్ని రంగాల్లో రాణించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని గొట్టిపాటి లక్ష్మి అన్నారు.

# కిమ్స్‌లో అత్యంత క్లిష్టతరమైన బెంటాల్స్ సర్జరీ విజయవంతం

**వైద్య బృందానికి యాజమాన్యం అభినందనలు**




ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలులోని కిమ్స్ హాస్పిటల్‌లో అత్యంత క్లిష్టతరమైన బెంటాల్స్ సర్జరీ విజయవంతం అయ్యింది. ప్రకాశం జిల్లా లోనే తొలిసారిగా కిమ్స్‌లో సర్జరీ విజయవంతం అయినట్లు మంగళవారం వైద్యబృందం తెలియ జేసింది. 55 సంవత్సరాల వయసు గల వ్యక్తి ఆయాసం, గుండె దడతో బాధపడుతూ కిమ్స్ హాస్పటిల్ వైద్యులు డాక్టర్ లక్ష్మణ్‌రెడ్డిని సంప్రదించారు. పరీక్షించిన అనంతరం అతనికి అయోర్టిక్ రీ గర్జిడేషన్, బైకస్ పిడ్ అయోర్టిక్ వాల్వ్‌తో పాటుగా అసెండింగ్ అయోర్థి అన్యూర్థిజం అనే వ్యాధితో బాధ పడుతున్నట్లు నిర్ధారించారు. డా. లక్ష్మణ్ రెడ్డీ ప్రత్యేక శ్రద్ధతో ఈ పేషెంట్‌కు అయోర్టిక్ కవాటం, అయోర్థిక్ రూట్, గుండెకి రక్తం సరఫరా చేసే రక్త నాళం, గుండె నుండి బయటికి వచ్చే ప్రధాన రక్త నాళం అన్నిటిని శస్త్ర చికిత్స ద్వారా కృత్రిమ కవాటం, కృత్రిమ అయోర్థిక్ రూట్‌ను విజయవంతంగా మార్చడం జరిగింది. పేషెంట్ త్వరగా కోలుకోవడంతో 5వ రోజునే డిశ్చార్జ్ చేయడం జరిగింది. ఈ శస్త్ర చికిత్సను విజయవంతం చేసిన డా. లక్ష్మణ్‌రెడ్డీ, డా. రామకృష్ణ, ఆపరేషన్ బృందంను కిమ్స్ హాస్పిటల్ మెడికల్ సూపరెండెండెంట్ డా. హరి రెడ్డీ అభినందించారు. అన్ని రకాలైన అత్యాధునిక పరికరాలు, మెరుగైన సేవలు అందించటంలో కిమ్స్ హాస్పిటల్ ముందు ఉంటుందని ఈడి టి. గిరి నాయుడు తెలిపారు. వైద్య బృందాన్ని అభినంచారు.

# లబ్ధిదారునికి సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేసిన ఎమ్మెల్యే ఇంటూరి



కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఈరోజు మంగళవారం వలేటివారిపాలెం మండలం కొండసముద్రం గ్రామానికి చెందిన మన్నం పుల్లయ్య కు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ.350000ల లెటర్ ఆఫ్ క్రెడిట్‌ను కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు లబ్ధిదారునికి అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వైద్య పరంగా ఆపదలో ఉన్న వారికి సకాలంలో చికిత్స కోసం నిధులు అంది స్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కందుకూరు నియోజక వర్గం ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.గత వైసిపి ప్రభుత్వంలో ప్రజల ఆరోగ్యవిషయంలో చాలా నిర్లక్ష్యంవహించారని, కానీ ప్రస్తుత కూటమి ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం విషయంలో ఎంత ఖర్చు పెట్టడాని కైనా సిద్ధంగా ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన డిఎస్‌పి




పెద్ద దోర్నాల, మేజర్ న్యూస్: పెద్ద దోర్నాల పోలీస్ స్టేషన్‌ను డిఎస్‌పి వి.నాగరాజు తనిఖీ చేశారు. వార్షిక తనిఖీల్లో భాగంగా పోలీస్ స్టేషన్ ను మంగళవారం తనిఖీ చేశారు. స్టేషన్ పరిసరాలను పరిశీలించి. ఎస్సైని వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. నేరాలను నియంత్రించడంలో. పాటు శాంతి భద్రతలపై ప్రజలకు నమ్మకం కలగాలంటే పోలీసులతో సాధ్యపడుతుందన్నారు. విలేజ్ పోలీస్ అధికారులు. పెట్రో కార్. బ్లూ కోల్ట్ సిబ్బంది గ్రామాలలో పర్యటిస్తూ ప్రజల్లో భద్రత భావాన్ని పెంపొందించాలన్నారు. డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘట స్థలానికి చేరుకొని సమస్య పరిష్కరించాలని తెలిపారు. ప్రజా ఫిర్యాదులతో ఎటువంటి జాప్యం లేకుండా తక్షణమే స్పందించాలని సూచించారు. అనంతరం డిఎస్పి. సీసీ కెమెరాలు. సిబ్బంది పనితీరును పరిశీలించటంతో పాటు పెండింగ్ ఫైల్స్. చోరీలు. స్థితిగతులపై. రికార్డులను తనిఖీ చేశారు. కేసుల దర్యాప్తులో క్వాలిటీ. ఇన్వెస్టిగేషన్. పద్ధతులను పాటించాలన్నారు. పోలీస్ స్టేషన్ రికార్డులను పరిసరాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిఐ. సిహెచ్. ప్రభాకర్ రావు, ఎస్ఐ. వి.మహేష్.సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# గోచిపాతల ప్రవీణ్‌కు డాక్టరేట్ ప్రదానం



ఒంగోలు, మేజర్‌న్యూస్: కందుకూరు మండలం పందలపాడు గ్రామంలోని జాషువా కాలనీకు చెందిన గోచిపాతల రాజారావు, లూదియమ్మ కుమారుడు గోచిపాతల ప్రవీణ్ డాక్టరేట్ వరించింది. ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయంలోని రూరల్ డెవలప్మెంట్ విభాగం నుండి ప్రకాశం జిల్లాలోని గిరిజన మహిళల సామాజిక, ఆర్థిక స్థితిగతులపై సుదీర్ఘమైన పరిశోధనలు చేసిన ందుకుగాను ప్రవీణ్ గోచిపాతలకు పిహెచ్‌డి ప్రధానం చేసినట్లు రీసెర్చ్ మరియు డెవలప్మెంట్ సెల్ కోఆర్డినేటర్ ఆచార్య పి. సుధాకర్ తెలియజేశారు. ఇట్టి పరిశోధనలో ప్రవీణ్‌కు పర్యవేక్షకులుగా ఆచార్య కే. సోమశేఖర్ వ్యవహరించినారు. సమాజానికి ఉపయోగపడే మంచి పరిశోధన చేసినందుకు గాను నాగార్జున విశ్వవిద్యాలయం ఉపకుల పతి ఆచార్య గంగాధర్‌రావు, రిజిస్టర్ సింహాచలం, రెక్టార్ రత్నశీలామని లను ప్రవీణ్‌ను ప్రత్యేకంగా అభినందించారు.



# ప్రజల అర్జీలకు శాశ్వత పరిష్కార దిశగా చర్యలు

## 2వ రోజు 'జనవాణి'లో మలగా రమేష్

ఒంగోలు, మేజర్‌న్యూస్ : 'జనవాణి'లో వచ్చే ప్రతీ అర్జీను పరిశీలించి అధిష్టానం శాశ్వత పరిష్కార చర్యలు తీసుకోనున్నట్లు జనసేన ఒంగోలు నగర అధ్యక్షులు, కార్పొరేటర్ మలగా రమేష్ అన్నారు. జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం మంగళగిరిలో మంగళవారం నిర్వహించిన 2వ రోజు జనవాణిలో మలగా పాల్గొన్నారు. ఏపీ మెడికల్ సర్వీసెస్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, పార్టీ కార్యక్రమాల నిర్వహణ కమిటీ ఛైర్మన్ కళ్యాణం శివ శ్రీనివాస్‌లతో కలిసి ప్రజల నుండి మలగా రమేష్ అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మాదిగ వెల్ఫేర్ కార్పోరేషన్ డైరెక్టర్ బేతపూడి విజయ శేఖర్, లీగల్ సెల్ ప్రతినిధి శీలం నాగ వెంకటరత్నం పాల్గొన్నారు.

# ముమ్మరంగా టిడిపి సభ్యత్వ నమోదు వెంకట్రావు



పొదిలి, మేజర్ న్యూస్: మండలంలో మల్లవరం గ్రామ పంచా యతీ పరిధిలోని మార్కా పురం శాసన సభ్యులు కందుల నారా యణరెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం మాజీ సర్పంచ్ మల్లారం వెంకటరావు ఆధ్వర్యంలో టీడీపీ సభ్యత నమోదు కార్యక్ర మం ముమ్మరంగా చేపట్టారు. టిడిపి సభ్యత ప్రాధాన్యత వివరిస్తూ సభ్యత్వాన్ని నమోదు చేయించారు. కార్యక్రమంలో తేజ వెంకటే శ్వర్లు, కాకర్ల నారాయణ,కె.రత్తయ్య, తేజ శ్రీను పాల్గొన్నారు.

# జనన, మరణాలను మొబైల్ యాప్‌లో నమోదు చేయాలి

**జిల్లా రెవెన్యూ అధికారి చినఓబులేసు ఆదేశం**




ఒంగోలు, మేజర్‌న్యూస్: శాంపిల్ రిజిస్ట్రేషన్ సర్వేలో కనుగొనబడిన ప్రతి జననాన్ని, మరణాలను, శిశు మరణాలను నెల వారీగా క్రమం తప్పకుండా మొబైల్ యాప్‌లో నమోదు చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, పార్ట్ టైమ్ ఎన్యూమరేటర్ల యిన అంగన్ వాడీ, ఆశావర్కర్లను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో శాంపిల్ రిజిస్ట్రేషన్ సర్వే పై ఏర్పాటుచేసిన ఒక రోజు శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు ప్రారంభించి తగు సూచనలను అందించారు. ఆంధ్రప్రదేశ్ జనాభా లెక్కల డిపార్ట్మెంట్ అసిస్టెంట్ డైరక్టర్ ఎం.శ్రీనివాసరావు పవర్ పాయింట్ ప్రజెంజేషన్ ద్వారా జనన మరణాలను నమోదు చేయు విధానాన్ని వివరంచారు. కార్యక్రమంలో జనాభా గణన విభాగానికి సంబంధించిన స్టాటిస్టికల్ అధికారులు బిజు జార్జ్, మల్లిఖార్జునరావు, ఉపేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# ఒంగోలు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కమిటీ ఏకగ్రీవం

**అధ్యక్షునిగా డా. శివ సీతారామయ్య, కార్యదర్శిగా డా. జాలాది మణిబాబు**



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కమిటీ ఏకగ్రీవం అయ్యింది. ఎన్నికల కమీషన్ డా.మన్నె వీరయ్య చౌదరి ఆధ్వ ర్యంలో జరిగిన ఎన్నికల్లో అధ్య క్షునిగా డా. బి.శివ సీతారామయ్య, కార్యదర్శిగా డా. జాలాది మణి బాబు, కోశాధికారిగా డా. యం. రమణారెడ్డి, ఉపాధ్యక్షులుగా డా.జాకబ్ జకర్యా, సంయుక్త కార్యదర్శిగా డా. బి. సురేష్ బాబు, నిర్వాకసభ్యులుగా డా.తిరుమల రావు, డా. యం. రంగనాథ్ బాబు ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు. నియామక పత్రాన్ని డా.మన్నె వీరయ్య చౌదరి అందజేశారు. సీనియర్ వైద్యులు డా. హరి విధ్యాశంకర్ డా. కొమ్మి నర శింగరావు ఎన్నికల ప్రక్రియను పర్య వేక్షించారు. ఈ సందర్భంగా పూర్వ అధ్యక్ష కార్యదర్శులు డా.ఝాన్సీ, డా. శ్రావణి నూతన కార్యవర్గానికి అభినందనలు తెలియజేసి భాధ్యతలు అప్పగించారు.

## వాతావరణ శాఖ హెచ్చరికలను పాటించండి



దొనకొండ, మేజర్‌న్యూస్: రైతులు వాతావరణ శాఖ హెచ్చరికలని పాటించాలని మండల వ్యవసాయ అధికారి లక్ష్మి నారాయణ సూచించారు మండలంలోని తెల్లపాడు అరవల్లిపాడు గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. అనంతరం తెల్లపాడు సచివాలయం లో రైతులతో సమావేశం అయి మాట్లాడుతూ ప్రస్తుతం తుఫాన్ హెచ్చరికల నేపధ్యం లో ముసురు పట్టటం వలన కంది మిరప పంటలలో పురుగు తెగుళ్ళ వస్తాయని వాటి నివారణకు తగ్గ చర్యలు తీసుకోవాలనుసూచించారు ఈ కార్యక్రమం లో గ్రామ వ్యవసాయ సహాయకులు ధనరాజ్ మైక్రో ఇరిగేషన్ అధికారి వెంకటేశ్వర్లు రైతులు పాల్గొన్నారు

## పోలీస్ స్టేషన్‌ను డిఎస్పీ తనిఖీ




పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: పట్టణంలోని పోలీస్ స్టేషన్‌ను డిఎస్పి యు.నాగరాజు తనిఖీ చేశారు. వార్షిక తనిఖీల్లో భాగంగా పోలీస్ స్టేషన్‌ను మంగళవారం తనిఖీ చేశారు. స్టేషన్ పరిసరాలను పరిశీలించి ఎస్సైని వివ రాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ సిబ్బం దికి పలు సూచనలు చేశారు. నేరాలను నియంత్రిం చడంలో పాటు శాంతి భద్రతలపై ప్రజలకు నమ్మకం కలగాలంటే పోలీసులతో సాధ్యపడుతుం దన్నారు. విలే జ్ పోలీస్ అధికారులు. పెట్రో కార్, బ్లూ కోల్ట్ సిబ్బంది గ్రామాలలో పర్యటిస్తూ ప్రజల్లో భద్రత భావాన్ని పెంపొందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ. సిహెచ్ ప్రభాకర్ రావు, ఎస్ఐ వి.మహేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి బేస్ బాల్ స్కూల్ గేమ్స్ విద్యార్థి చైతన్య ఎంపిక



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని నందనవనం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన రావినూతల యేసురత్నం కుమారుడు రావినూతల చైతన్య తిరుపతిలో 28వ తేదీన జరిగిన రాష్ట్రస్థాయి బేస్ బాల్ స్కూల్ గేమ్స్ జరగగా ప్రకాశం జిల్లా నుండి నలుగురు విద్యార్థులు పాల్గొన్నారు. వారిలో రావినూతల చైతన్య జాతీయస్థాయి అండర్ 14 బేస్ బాల్ జట్టుకు ఎంపికైనట్లు నందనవనం జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయులు ఎస్కె మీరావాలి తెలియజేశారు. ఈనెల 19 నుండి 22 వరకు చత్తీఘర్‌లోని బిలాస్పూర్‌లో జరిగే జాతీయస్థాయి బేస్ బాల్ పోటీలలో పాల్గొంటారని తెలియజేశారు. జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన రావినూతల చైతన్యను మండల విద్యాశాఖ అధికారి గుర్రం పెద్దిరాజు రమణయ్య, ఎమ్మార్వో దిలీప్ కుమార్, ఎంపీడీవో రంగ సుబ్బరాయుడు, ఎస్ఐ కే.మాధవరావులు అభినందనలు తెలియజేశారు.

## అయ్యప్పస్వామి పడి పూజలు



కర్లపాలెం, మేజరన్యూస్: కర్లపాలెం అయ్యప్పస్వామి దేవస్థానంలో దాతల సహకారంతో మాల ధరించిన స్వాములకు అందిస్తున్న చద్ది కార్యక్రమం 9 వ రోజుకు చేరుకొంది.ఈ సందర్భంగా అయ్యప్పస్వామికి అష్టోత్తర శతనామ పూజలు, పడిపూజలను నిర్వహించారు. ఈ కార్య క్రమంలో దేవాలయ అధ్యక్షులు పెనుమెత్స శ్రీనివా సరాజు,అట్ల వేణుమోహన్ రెడ్డి, పరిమి దత్తాత్రేయ శర్మ,గాజుల శ్రీనివాసరావు తూనుగుంట్ల వెంకటసుబ్బా రావు,మెడతాటి శేషగిరిరావు,నాయుడు వెంకటనారా యణ, పసుపులేటి కొండలు స్వామి తదితర కమిటి సభ్యులు పాల్గొన్నారు.

# టీడీపీ సభ్యత్వ నమోదు వేగవంతం చేయాలి



సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: తెలుగుదేశం అధిష్టానం ఆదేశాలు శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి సూచనల మేరకు మండలంలో తెలుగుదేశం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతంగా పూర్తిచేయాలని మండల టిడిపి అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు (వెంగయ్య),ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు అన్నారు. మంగళవారం స్థానిక మండల టిడిపి కార్యాల యంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో తెలుగుదేశం అభివృద్ధికి సభ్యత్వ నమోదు కార్యక్రమం వేగవంతంగా పూర్తిచేసి జిల్లాలోనే మండలాన్ని సభ్యత్వ నమోదులో అగ్రగామిగా నిలబెట్టేందుకు టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు కృషిచేయాలని అదేవిధంగా టిడిపి సభ్యత్వం తీసుకున్నవారికి అధిష్టానం ప్రకటించిన ఐదులక్షల ప్రమాదభీమా ఇతర సదుపాయాలు వివరించి సభ్యత్వ నమోదు ప్రక్రియ లక్ష్యాన్ని అధిగమించి చేయాలని అన్నారు. ఈకార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంగయ్య,ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, క్లస్టర్ ఇంచార్జి యన్.సి.మాల కొండయ్య, మైనారిటీసెల్ అధ్యక్షుడు కె.మహబూబ్ బాషా, నాయకులు అట్లూరి రామకృష్ణంరాజు,దేవండ్లతిరపతయ్య, రాయిని వెంకటేశ్వర్లు,కె.వెంకట కొండయ్య,పి.భూషణం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవ వేడుకలు



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రం అయిన తర్లుపాడు గ్రామం లో గల విద్యాశాఖ కార్యాలయం లో వికలాంగుల దినోత్సవ వేడుకలు విద్యాశాఖ అధికారి టూ అచ్యుత సుబ్బారావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఎంపీపీ సూరెడ్డి భూలక్ష్మి తహసీల్దార్ యూ విజయభాస్కర్, ఎంపీడీఓ చక్రపాణి విచ్చేసారు. ఈ సందర్భంగా తహసీల్దార్ యూ విజ య భాస్కర్ మాట్లాడుతూ వికలాంగుల విద్యార్థులకు ముం దుగా అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు భోజన ఏర్పాటు చేసిన కశెట్టి జగన్ బాబు ను అభినందించారు. అనంతరం మాట్లాడుతూ అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం లేదా ప్రపంచ వికలాంగుల దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం డిసెంబర్ 3న జరుపుకుంటారు. వికలాంగుల అన్ని స్థాయిలలో మరియు అభివృద్ధిలో వారి హక్కులు మరియు శ్రేయస్సును ప్రోత్సహిస్తూ, అన్ని సాంస్కృతిక, సామాజిక మరియు రాజకీయ అంశాలలో వికలాంగుల బాధలపై అవగాహన పెంచడం దీని లక్ష్యం. ఈ కార్యక్రమం లో హిందూ స్కూల్ చైర్మన్ ఫిరోజ్ ఖాన్,ప్రధానోపాధ్యాయులు మస్తానయ్య, ప్రవీణ్, ఉపాధ్యాయులు అనంతలక్ష్మీ, వనిత జ్యోతి, కృష్ణ వేణి, వాసవి క్లబ్ సభ్యులు కొప్పరపు రత్తమ్మ నెహ్రు యూత్ అధ్యక్షులు పుల్లయ్య పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకంలో కుంభకోణం



నిజాంపట్నం, నగరం, మేజర్‌న్యూస్: నగరం మండలం అల్లపర్రు పంచాయతీ కట్టవగ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ హామీ ఉపాధి పథకంలో అవినీతి జరిగిందని రాష్ట్ర బిజెపి నాయకుడు పిన్ని సాంబశివరావు ఆరోపించారు. ఈ సందర్భంగా మంగళవారం నగరం మండల పరిషత్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం కట్వా గ్రామంలో ఉపాధి హామీ పథకం ప్రభు త్వంలో ఉన్న ఉద్యోగం చేసి రిటార్డై పెన్షన్ తీసుకుంటున్న వారికి కూడా జాబ్ కార్డులు మంజూరు చేసి ఉపాధి పనులు చేయకపోయినా చేసినట్లు హాజరు వేయించుకుని ఆ సొమ్మును స్వాహాసేసిన ఫీల్డ్ అసిస్టెంట్ సుధాకర్ స్థానిక సర్ప ంచ్ మరియు వైసీపీ నాయకుల అండదండలతో నిరుపే దలకు ఒక వారం పనులు పెట్టి మిగిలిన రోజులు పనులు చేయకపోయినా చేసినట్లు ఫోటోలు చూపించి వారి అకౌం ట్లో డబ్బులు వేసి తర్వాత ఆ సొమ్మును మాకు ఇవ్వవల సిందిగా బెదిరించారని ఆయన ఆరోపించారు. ఈ విషయ ంపై గత నెల 18వ తేదీన బాపట్ల కలెక్టర్ కార్యాల యంలో గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేయగా దోమ పిడికి ఎంక్వ యిరీ చేయమని కలెక్టర్ ఆదేశించడంతో కానీ ఇప్పటివరకు ఆ సమస్యపై ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆయన అన్నా రు. ఈ కార్యక్రమంలో బిజెపి ముస్లిం మైనార్టీ నాయ కుడు షేక్ ముజీబ్, బండారు రమేష్ ,హానోక్ బాబు, ఉన్నారు.

## కేంద్ర ప్రభుత్వ 'కాయ కల్ప' అవార్డు




చీమకుర్తి, మేజరన్యూస్: ప్రతి సంవత్సరం కేంద్ర ప్రభు త్వం ప్రకటించే ''కాయ కల్ప' 2024 అవార్డు రాష్ట్రస్థాయిలో చీమకుర్తి సి.హె. సి (కమ్యూనిటీ హెల్త్ సెంటర్)కు స్పెషల్ అవార్డుకు ఎంపిక చేయడం జరిగిందని, ఈ అవార్డు వలన ప్రతి సంవత్సరము రూ.1.50 లక్ష నగదు చీమకుర్తి సిహెచ్సి కి అందుతుందని సిహెచ్ సి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఆర్ వేణుగోపాల్ రెడ్డి విలేకరులకు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ సెంట్రల్ గవర్నమెంట్ ''కాయ కల్ప'' అవార్డు ను నవంబర్ 30న ప్రకటించడం జరిగిందన్నారు. ఈ విభాగంలో ఏరియా హాస్పిటల్, సిహెచ్ సి., పీ. హె. సి., మరియు హెచ్ డబ్ల్యు సి ( హెల్త్ అండ్ వెల్ సెం టర్) అవార్డును ప్రకటిం చారని. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మొత్తం 175 కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్ ఉన్నాయని, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ విభాగంలో స్పెషల్ అవార్డుగా చీమకుర్తి సి.హె.సి (కమ్యూనిటీ హెల్త్ సెంటర్)ను ఎంపిక చేయడం జరిగిందన్నారు. చీమకుర్తి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సి.హె.సి)కు టోటల్ స్కోర్ 97.29 లభించిందని, ఫస్ట్ ప్రైజ్ విన్నర్ స్కోరు 97.86, నారో గ్యాప్ లో మనము ఫస్ట్ ప్రైస్ లాస్ అయినట్లు డాక్టర్. ఆర్. వేణుగోపాల్ రెడ్డి తెలిపారు.

# వైకల్యాలను ఓటమిగా అంగీకరించవద్దు: ఎంఈఓ



కంభం, మేజరన్యూస్: వైకల్యాలను ఓటమిగా అంగీక రించవద్దని, లోపాలను శాపాలుగా భావించవద్దని ఎంఈఓ లు బి.మాల్యాద్రి , టి.శ్రీనివాసులు అన్నారు. స్థానిక భవిత కేంద్రంలో మంగళవారం అంతర్జాతీయ విభిన్న ప్రతిభా వంతుల దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా దివ్యాంగులైన చిన్నారులతో కేక్ కట్ చేయించి అందరికీ పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథు లుగా పాల్గొన్న ఎంఈఓలు మాల్యాద్రి,శ్రీనివాసులు ప్రధానో పాధ్యాయులు బి.వి.రామకృష్ణ ,ప్రత్యేక ఉపాధ్యాయులు నూర్జహాన్ ,క్రాంతి కుమార్ తదితర వక్తలు మాట్లాడుతూ సమగ్ర, సుస్థిర భవిత కోసం దివ్యాంగులలో నాయకత్వ లక్షణాలను పెంపొందించాలని,వారిలో దాగివున్న ప్రతిభను గుర్తించి,వ్యక్తిగత శిక్షణ ద్వారా నైపుణ్యాలను అభివృద్ధి చేయాలని అన్నారు. దివ్యాంగులలో సామాజిక చైతన్యం కల్పించి వారిని సమాజంలో భాగస్వామ్యం చేసేందుకు, సమాన అవకాశాలు కల్పిస్తూ ప్రోత్సహించాలన్నారు. దివ్యాం గులు సమాజంలో గౌరవ ప్రదంగా జీవించేందుకు, సమాజా భివృద్ధిలో భాగస్వామ్యం చేసేందుకే ప్రతి సంవ త్సరం డిసెంబర్ 3న అంతర్జాతీయు విభిన్న ప్రతిభావ ంతుల దినో త్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక విద్యా ఉపాధ్యా యులు నూర్జహాన్, క్రాంతి కుమార్, ఐఈఆర్టీలు అరుణ్ కుమార్, ఈశ్వరి, ఉపాధ్యాయులు వరికుంట్ల.వెంకటేశ్వర్లు మస్తాన్ వలి, దివ్యాంగ చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాములకు అన్నదానం



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని తూర్పు గంగవరం గ్రామంలో దర్శి పొవు రోడ్డులో ఉన్న హరిహర సుత అయ్యప్ప స్వామి దేవాలయంలో సర్వ మాల ధారణ స్వాములకు అన్నదాన కార్యక్ర మం జరుగుతుంది. అందులో భాగంగా మంగళవారం గ్రామానికి చెందిన సుబ్రహ్మణ్య జ్యువెలర్స్ అధినేత గుజ్జుల రామిరెడ్డి కుటుంబ సభ్యులు సర్వమా ల ధారణ స్వాములకు అన్నదాన కార్యక్ర మం ఏర్పాటు చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు స్వామి డాక్టర్ వేదమ ంత్రాలు చదివి అన్నదాతలను ఆశీర్వదిం చి స్వా మి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## 7న సి.హె.సిలో బ్లడ్ స్టోరేజ్ సెంటర్ ప్రారంభం



చీమకుర్తి, మేజర్ న్యూస్: ఈనెల 7వ తేదీన చీమ కుర్తి (సిహెచ్ సి) కమ్యూ నిటీ హెల్త్ సెంటర్ లో ''బ్లడ్ స్టోరేజ్ సెంటర్'ను ప్రారంభించడం జరుగుతుందని. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారి యా, స్థానిక శాసనసభ్యులు బియ్యం విజయ్ కుమార్ హాజరుకానున్నారని డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. ఈ అవార్డు రావడానికి కృషి చేసిన హాస్పటల్ డాక్టర్లు మరియు స్టాప్ నర్సులు, పారామెడికల్ మరియు శానిటేషన్, సెక్యూరిటీ స్టాప్ కు సి. హె. సి., మెడికల్ సూపరిండెం డెంట్ డాక్టర్ ఆర్ వేణుగోపాల్ రెడ్డి అభినందనలు తెలియజేశారు.

## 166 గ్రాముల అక్రమ గంజాయి స్వాధీనం

టంగుటూరు, మేజర్‌న్యూస్: జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్, ఒంగోలు డి.ఎస్.పి రాయపాటి శ్రీనివాసరావు, సింగరా యకొండ సిఐ సిహెచ్ హజరత్తయ్య ఆదేశాల మేరకు టంగుటూరి ఎస్సై వి.నాగమల్లేశ్వరరావు ఆధ్వర్యంలోని పోలీసు సిబ్బంది మంగళవారం మధ్యా హ్నం టంగుటూరు గ్రామ పరిధిలో గల జాతీయ రహదారిపై ఒంగోలు నుండి టంగుటూరు గ్రామంలోనికి వెళ్లే సర్వీస్ రోడ్‌లో వాహనాములు తనిఖీ చేయుచు ండగా ఐదు మంది వ్యక్తులు నడుచుకు ంటూ వస్తూ పోలీసులను చూసి అనుమానాస్పదంగా పక్కకు పోతున్నట్లు పోలీసులు తెలిపారు. ఆ ఐదు మంది వ్యక్తులను తనిఖీ చేయగా వారి వద్ద166 గ్రాములు గంజాయి ఉన్నట్లు తెలిపారు. గంజాయిని మధ్య వర్తుల సమక్షంలో సీజ్ చేసి గంజాయి కలిగి ఉన్న ఐదుగురు వ్యక్తులను అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

## విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

మార్టూరు, మేజర్‌న్యూస్: పెద అంబ డపూడి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠ శాలలో 10వ తరగతి విద్యార్థిని, విద్యా ర్థులకు పబ్లిక్ పరీక్షలకు సంబం ధించిన 10,000 రూ విలువైన స్టడీ మెటీరియల్ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఉచితంగా పంపిణీ చేశారు. మెటీరి యల్ ధాత శ్రీ కృష్ణ తదితరుల పాల్గొన్నారు.



## విభిన్న ప్రతిభావంతుల దినోత్సవ వేడుకలు

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: భవిత కేంద్రం ఆధ్వర్యంలో స్థానిక ఎంపీపీస్ స్కూల్ నందు భవిత కేంద్రంలో అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముండ్ల మూరు మండలయం. యం.ఈ.ఓ1 జె. సుబ్బారావు, యం. ఈ. ఓ-2 కె.వెంకటేశ్వర్లు, హెచ్ యం కె.శారద, ఐ.ఈ.డి టీచర్ ఏడుకొండలు, ఫిజి తేరేపిస్ట్ వి.పవన కుమార్‌లు ముఖ్యఅతిధులుగా పాల్గొన్నారు. యంఈఓ మాట్లాడుతూ సమగ్రశిక్ష ద్వారా అందిస్తున్న సౌకర్యాలను విద్యార్థులు అంది పుచ్చుకోవాలని కోరారు. భవిత కేంద్రంలో జరిగే సేవలను విద్యార్థులు/తల్లిదండ్రులు అందుకోవాలని కోరారు. తదుపరి విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి వివిధ క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు అనంతరం దివ్యాంగుల విద్యార్థులకు బహుమతులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు షేక్.మస్తాన్‌వలి, లలిత, కోటేశ్వరరావు, నాగమణి, సి. ఆర్.పి.ఎస్,యం. ఆర్.పి.సి స్టాఫ్ పాల్గొన్నారు.

## ఆర్‌టిఐ అధ్యక్షులుగా సునీల్



దర్శి, మేజర్‌న్యూస్: ప్రజాసంకల్ప వేదిక ఆర్టీఐ, సమాచార హక్కు చట్టం విభాగానికి దరిశి నియోజకవర్గ అధ్యక్షుడుగా కుంట సునీల్ బాబు నియమితు లైనట్లు రాష్ట్ర అధ్యక్షుడు మాదిరె రంగ సాయిరెడ్డి తెలిపారు. గుంటూరులో జరిగిన కార్యక్రమంలో కుంటా సునీల్ బాబు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజల సమస్యలను సమాచార హక్కు చట్టం ద్వారా పరిష్కరించేందుకు కృషి చేస్తానని తనకు అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షుడు మధిరె రంగా సాయిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు

## ముమ్మరంగా టిడిపి సభ్యత నమోదు



పొదిలి, మేజర్‌న్యూస్: మండలంలో మల్లవరం గ్రామపంచాయతీ పరిధిలోని మార్కాపురం శాసన సభ్యులు కందుల నారాయణరెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం మాజీ సర్పంచ్ మల్లారం వెంకటరావు ఆధ్వర్యంలో టీడీపీ సభ్యత నమోదు కార్యక్రమం ముమ్మరంగా చేపట్టారు. టిడిపి సభ్యత ప్రాధాన్యత వివరిస్తూ సభ్యత్వాన్ని నమోదు చేయించారు. ఈ కార్యక్రమంలో తేజ వెంకటేశ్వర్లు, కాకర్ల నారాయణ, కె.రత్తయ్య, తేజ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## శాఖ గ్రంథాలయంలో మాజీ రాష్ట్రపతి జయంతి వేడుకలు



సంతమాగులూరు, మేజర్‌న్యూస్:భారతదేశ మొదటి రాష్ట్రపతి స్వర్గీయ డాక్టర్ బాబు రాజేంద్రప్రసాద్ జయంతి వేడుకలను స్థానిక శాఖ గ్రంథాలయంలో ఘనంగా నిర్వహించినట్లు గ్రంథపాలకులు విజయ భాస్కర్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలతో పాటు విద్యార్థులు పాల్గొనట్లు ఆయన తెలిపారు.

# తారురోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేసిన పువ్వాడి

### ఎమ్మెల్యే ఉగ్ర, అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లుకు కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు



పామూరు, మేజర్‌న్యూస్: మండలంలోని వీరభద్రాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద నుంచి బాడవ రోడ్డు ఆర్‌అండ్ బి రహదారి వరకు అంతర్గతంగా ఉన్న రహదారిని తారు రోడ్డుగా మార్చేం దుకు అభివృద్ధి పనులకు తెలుగుదేశం పార్టీ పామూరు మండల నాయకులు పువ్వాడి రామారావు మంగళ వారం భూమి పూజ చేశారు. అంతర్గతంగా ఉన్న రహదారిని తారు రోడ్డుగా మార్చేం దుకు 45లక్షల రూపాయల నిధులతో ఈ రోడ్డు నిర్మించనున్నారు. ఈ సందర్భంగా పువ్వాడి రామా రావు మాట్లాడుతూ టిడిపి కూటమి ప్రభుత్వం పేదల సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేస్తుందన్నారు. నిర్మాణ పనులు నాణ్యతతో త్వరగా పూర్తిచేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. తారురోడ్డు నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమంలో టిడిపి యూనిట్ ఇంచార్జ్ గొడుగులూరి కిరణ్, పూనాటి వెంకటేశ్వర్లు, మన్నే చంద్రశేఖర్, పులగల్ల శ్రీను, వెంకటలక్ష్మయ్య, పవన్,గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆత్మవిశ్వాసంతోనే విజయం:ఎంఈఓ




దర్శి మేజర్‌న్యూస్: ఆత్మ విశ్వాసంతోనే విజయం సాధించవచ్చునని యం. ఈ. ఓ కె. రఘు రామయ్య అన్నారు. స్థానిక మండల పరిషత్ ప్రాంగణము నందు దివ్యాంగుల దినోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులు మండల విద్యాశాఖ అధికారి కే.రఘురామయ్య మండల పరిషత్ అభివృద్ధికారి ఎల్ కృష్ణమూర్తి దివ్యాంగుల రాష్ట్ర టిడిపి ఆర్గనైజర్ సందు వెంకట్రావు నియోజవర్గ దివ్యాంగుల అధ్యక్షులు పూసల ఓబయ్య సంఘ సేవకులు జివి రత్నం హాజరయ్యారు. దివ్యాంగుల ఉపాధ్యాయులను ధనురెడ్డి వెంకట్ రెడ్డి, గౌతమీ విద్యాసంస్థల డైరెక్టర్ రాజ కేశవరెడ్డి సొంత నిధులతో తెలుగులో మెమొంటోలను దివ్యాంగ ఉపాధ్యాయులందరికీ అందజేశారు. ఈ కార్యక్రమంనకు వచ్చిన అతిథులుకు నెల్లూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ షేక్ అన్వర్ భాష, మండల విద్యాశాఖఅధికారిణి బి రమాదేవి కనదం సాయి అవినాష్ భోజన వసతి ఏర్పాటు చేశారు. భవిత కేంద్ర రిసోర్స్ పర్సన్స్ గోపాల్ సుబ్రహ్మణ్యం మందపల్లి శ్రీనివాసులు, లీలావతి విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కంది పంటలో తెగుళ్ల నివారణకు ముందు జాగ్రత్తలు అవసరం




పొదిలి, మేజర్‌న్యూస్: మండలంలోని పాముల పాడు, కుంచేపల్లి రైతు సేవా కేంద్రాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. తొలుత వ్యవసాయ అధికారి షేక్ జైనులుద్దీన్ రైతులతో కలిసి కంది పంటని పరిశీలించారు. పురుగు ఉధృతి ఎక్కువగా ఉన్నట్లయితే క్లోరి ఫైరిఫాస్ 500ఎంల్ లేదా నోవల్యూరాన్ 200 ఎంల్ లేదా ఫ్లూబెండమైడ్ 20% డబ్ల్యూ జి40 గ్రాములు, ఎమామెక్టిన్ బెంజోయెట్ 80గ్రాములు ఒక ఎకరానికి 200 లీటర్ల నీటిలో కలిపి మందును మార్చి మార్చి వారానికి ఒక సారి పిచికారి చేయాలి సూచించారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రాల సిబ్బంది, ఆయా గ్రామ రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం



పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్:అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని ఆర్డిటి రీడింగ్ ఆవరణంలో నిర్వహించారు. అంతర్జాతీయ దినోత్సవానికి ముఖ్యఅతిథులుగా హాస్పటల్ సూపరింటెండెంట్ నాగమహేశ్వరి, మండల విద్యాశాఖ అధికారి బి.మస్తాన్‌నాయక్, ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నారాయణరెడ్డి. ఏరియా టీమ్‌లీడర్ వేమయ్య డి.ఐడి. ఇనిస్ట్యూట్ మేనేజర్ సత్తన్న, ఆర్డిటి ఏరియా సిబ్బంది, వికలాంగుల పాఠశాలకు చెందిన చిన్నారులు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ట్రై సైకిల్ వీల్ చైర్స్ పంపిణీ చేశారు. విద్యాశాఖ అధికారి బి.మస్తాన్ నాయక్, వికలాంగులు పాల్గొన్నారు.

## ప్రధానోపాధ్యాయుల సమావేశం



పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: పెద్దదోర్నాలలో మండల విద్యాశాఖ అధికారి బి.మస్తాన్‌నాయక్ ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశనికి ముఖ్యఅతిధిగా ఎంపీడీఓ ఎం.నాసర్‌రెడ్డి పాల్గొనటం జరిగింది. ఈ సమావేశంలో ఎంపీడీఓ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టత్మకం గా చేపట్టినటువంటి పి.టి.ఎం.సమావేశం (మెగా పేరెంట్స్ మీట్టింగ్) 7-12-2024 నా అన్ని పాఠశాలలో ప్రభుత్వం నిబంధనల ప్రకారం నిర్వహించాలని తల్లి దండ్రులు అందరిని ఆహ్వానం అందజేయాలనీ తెలిపారు. అలాగే మండల విద్యాశాఖ అధికారి బి. మస్తాన్ నాయక్ మాట్లాడుతూ ఈ మెగా పి.టీ.ఎం. సమావేశానికి తల్లిదండ్రులు. దాతలు పూర్వ విద్యార్థులు, ఉద్యోగులు నాయకులు, ప్రజా ప్రతినిధులు అందరిని ఆహ్వానిస్తు ఈ సమావేశం విజయవంతం చేయవలసిందిగా ఉపాధ్యాయులకు తెలిపారు. అదేవిదంగా ఏ.పీ. ఏ. ఏ.ఆర్. ఐడిలు విద్యార్థులకు త్వరగా పూర్తి చేయాలనీ డేట్ అఫ్ బర్త్. సర్టిఫికెట్ ఉన్నవారు ఆధార్ అప్డేట్ చేయించుకొని.. త్వరగా పూర్తి చేయాలనీ తెలిపారు.



## రాష్ట్ర రజక కార్పొరేషన్ డైరెక్టర్‌ను కలసిన దేవలూటి శంకర్

మర్రిపూడి, మేజర్‌న్యూస్: విజయవాడలో శ్రీకాకుళం జిల్లాకి చెందిన రాష్ట్ర రజక కార్పొరేషన్ డైరెక్టర్ గురజాపు రాము ని రజక విద్యా సేవా సంక్షేమ సంఘం ఏపీ & తెలంగాణ రాష్టాల అధ్యక్షుడు దేవలూటి శంకర్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు.పదవ తరగతి లో ప్రతిభ కనబరిచిన రజక విద్యార్థులకు తాము ఇస్తున్న పురస్కారాల గురించి రాముకి వివరించి నట్లు చెప్పారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోని పేద రజక విద్యార్థులు, తల్లిదండ్రులు లేని విద్యార్థుల విద్యాభివృద్ధికి తాము చేస్తున్న కార్యక్రమాలగురించి వివరించడం జరిగింది. అందుకు ఆయన సంతోషం వ్యక్తం చేశారని . తాము కూడా తమ సహాయ, సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. రాముని కలిసిన వారిలో రామారావు , శివశంకర్‌లు ఉన్నారు.

## ఇంటింటా సర్వేను పూర్తి చేయాలి: డి.యల్.డి.ఓ



కొనకనమిట్ల మేజర్‌న్యూస్: అన్ని గ్రామాలలో హౌస్ హెూల్డ్ సర్వేను పూర్తి చేయాలని డి.ఎల్.డి.ఓ శ్రీనివాస రావు సూచించారు.స్థానిక మండల పరిషత్తు కార్యాలయం,గ్రామ సచివాలయాన్ని మంగళవారం ఆయన ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రికార్డులను పరిశీలించారు. సమయపాలన విధిగా పాటించాలని, ముఖ హాజరు తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు. ఎన్పీసీఎల్.స్వర్ణ పంచాయతీ సర్వే లను పరిశీలించి తగిన సూచనలు ఇచ్చారు. హౌస్ హెూల్డ్ సర్వే ఎంతవరకు పూర్తయింది తదితర విషయాలను పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావును సచివాలయల సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్పస్వామి పడిపూజ



సిఎస్.పురం,మేజర్‌న్యూస్: మండలంలోని శీలంవారి పల్లె గ్రామానికి చెంది హైదరాబాదులో స్థిరపడిన మామిడేల అశోక్ ఉభయదాతగా హైదరాబాదులోని ఉప్పు గూడ ప్రాంతంలో అయ్యప్పస్వామి పడిపూజ కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా గణేష్, అయ్యప్ప, సుబ్రహ్మణేశ్వర స్వాముల విగ్రహాలను ప్రతిష్టించి పంచలోహ పడిని రకరకాల పూలతో అలంకరణ చేసి అర్చకులు పూజలుచేసి అనంతరం మాలధారణ స్వాముల భజనకీర్తనల మధ్య ఉభయదాత మామిడేల అశోక్ స్వామి పడి వెలిగించి అనంతరం తీర్థ ప్రసాదాలు భోజన వితరణ నిర్వహించారు. ఈకార్యక్రమంలో పలువురు మాలధారణ స్వాములు భక్తులు పాల్గొన్నారు.



# దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

## ప్రభుత్వ పథకాలతో ఆర్థిక చేయూత

## అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవంలో కలెక్టర్ అన్సారియా

ఒంగోలు, మేజర్‌న్యూస్ : దివ్యాంగుల సంక్షేమానికి, విద్యకు రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నదని, వాటిని సద్వినియోగం చేసుకొని ముందుకు వెళ్లాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. అంతర్జాతీ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం ఉదయం కలెక్టరేట్‌లోని గ్రీవెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాతతో కలసి పాల్గొని జ్యోతి ప్రజల్వన గావించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అంతర్జాతీ దివ్యాంగుల దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ అంతర్జాతీ దివ్యాంగుల దినోత్సవ సందర్భంగా ఈ నెల 2న సుమారు 300 మంది దివ్యాంగుల విద్యార్దులకు వివిధ క్రీడా అంశాల్లో క్రీడా పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు. అలాగే జీవితంలో స్థిర పడేలా ఆర్ధిక తోడ్పాటు అందించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో అమలు జరుగుచున్న బంగారు బాల్యం కార్యక్రమం ద్వారా దివ్యాంగ విద్యార్థుల విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఒంగోలు నగర మేయర్ శ్రీమతి గంగాడ సుజాత, జిల్లా మైనారిటీ వెల్ఫేర్ అధికారి నారాయణ, మెప్మా పిడి రవి కుమార్, చీమకుర్తి ఎస్.ఆర్.కె చెవిటి, మూగ పిల్లల పాటశాల కరస్పాండెంట్ అంజి రెడ్డి, ప్రతిభావంతుల వివిధ విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ సంఘాల ప్రతినిధులు వెంకటేశ్వర రెడ్డి, నటరాజ్, రాధాకృష్ణ యాదవ్, శ్రీనివాసులు రెడ్డి, శివకృష్ణ రెడ్డి, వర ప్రసాద్, ఏడుకొండలు, చక్రపాణి, మహబూబ్ వాలి, సులోచన తదితరులు పాల్గొని ప్రసంగించారు. చీమకుర్తి ఎస్.ఆర్.కె చెవిటి, మూగ పిల్లల పాటశాల విద్యార్ధులు నిర్వహించిన సంస్కృతిక కార్యక్రమం, చెంచు రాజు ప్రదర్శించిన మిమిక్రీ, ఖాసిమ్ బీ విజ్ఞానంతో వికసించు అని పాడిన పాట ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరం విభిన్న ప్రతిభావంతులకు ల్యాప్ టాప్స్, టచ్ ఫోన్లు, కుట్టుమిషన్స్‌ను, మూడు చక్రాల సైకిల్స్ ను జిల్లా కలెక్టర్ అందచేశారు. ఈ కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతుల విద్యార్ధులు, వివిధ విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తల సంక్షేమమే తెదేపా ధ్యేయం

## సమిష్టి కృషితోనే పార్టీ బలోపేతం: ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి





గిద్దలూరు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం కార్యకర్తల సంక్షేమమే తెలుగుదేశం పార్టీ ధ్యేయమని, గ్రామాల్లో సమిష్టి కృషితో పార్టీని మరింత బలోపేతం చేయాలని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి అన్నారు. గిద్దలూరు పట్టణంలోని చీతిరాల కళ్యాణ మండపంలో బెస్తవారిపేట మండలం, రాచర్ల మండల తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుందని, ప్రజా సమస్యల పరిష్కారానికే సీఎం చంద్రబాబు నాయుడు ప్రాధాన్యత ఇస్తున్నారని, రాష్ట్రంలో ప్రజా సమస్యల పరిష్కారం, అభివృద్ధి, సంక్షేమమే తెలుగుదేశం ధ్యేయమని, ప్రభుత్వం చేసిన ప్రతి కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలుగుదేశం శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బేస్తవారిపేట, రాచర్ల మండల అధ్యక్షులు సొరెడ్డి మోహన్ రెడ్డి, కటికే యోగానంద్, ప్రధాన కార్యదర్శి గుంటిక నరసింహ యాదవ్, బేస్తవారిపేట, రాచర్ల మండలాల పంచాయతీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.







# ప్రభుత్వ వైద్యశాల సందర్శన, తనిఖీ

పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: పట్టణంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో సూపరింటెండెంట్ నాగ మహేశ్వరిపై ఆరోపణలపై పిజిఆర్ఎస్‌లో అందిన ఫిర్యాదు మేరకు పెద్ద దోర్నాల 50 పడకల ఆసుపత్రికి విచారణ చేపట్టేందుకు ప్రత్యేక అధికారిగా మజీదా బేగం పెద్ద దోర్నాల ప్రభుత్వ వైద్యశాలను సందర్శించి తనిఖీ చేసి విచారణ చేపట్టారు. ఈ నేపథ్యంలో పెద్ద దోర్నాల్లోని వైద్యశా లను ఓపి విభాగం ప్రసూతి, విభాగం, జనరల్ వార్డు, ఆసుపత్రిలోని పలు సదుపాయాల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పిజిఆర్ఎస్‌లో అందిన ఫిర్యాదు మేరకు తాను దోర్నాల ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేయడం జరుగుతుందని ప్రధానంగా పెద్ద దోర్నాల సామాజిక ఆరోగ్య కేంద్రంలో స్థానికంగా ఉండి వైద్య సేవలు అందించాల్సిన సూపరింటెండెంట్ నాగ మహేశ్వరి స్థానికంగా నివాసం ఉండకుండా ఆత్మకూరు నుండి ప్రతిరోజు వైద్యశాలకు వచ్చి వెళ్తుందని ఫిర్యాదులో పేర్కొని ఉండటంతో ఈరోజు విచారణ చేసేందుకు ప్రత్యేక అధికారిని నియమించడం జరిగిందని మజీదాబేగం తెలియజేశారు. స్థానిక వైద్యులు సమయపాలన పాటించటం లేదని స్థానికంగా నివసించకపోవడంతో సిబ్బంది రోగులకు వైద్య సేవలు అందించడంలో నిర్లక్ష్యంగా ఉన్నారని తమ దృష్టికి వచ్చినట్లు మీడియాకు ప్రత్యేక అధికారిని మజీదా బేగం తెలియజేశారు. ట్రైబల్ ఏరియాలో ప్రభుత్వ వైద్యులుగా పనిచేస్తున్న నాగమహేశ్వరికి ప్రత్యేక అలవెన్స్ తీసుకుంటూ ఆత్మకూరులో స్థానికంగా నివాసం ఉంటూ వారంలో నాలుగు రోజులు మాత్రమే వస్తుందని హెచ్ఆర్ఎ 12 వేలు తీసుకుంటూ స్థానికంగా నివాసం లేకుండా ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని అనేక విధమైన ఆరోపణలు ఉన్నట్లు ప్రత్యేక అధికారిని మజీదా బేగం తెలియజేశారు. పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి ఉన్నతాధికారులకు నివేదిక ఇవ్వనున్నట్లు తెలియజేశారు. ఈ మేరకు ఆసుపత్రిలోని సిబ్బంది ఎఫ్ ఆర్ ఎస్ యాపు వేస్తున్నారా లేదా, నర్సులు స్థానికంగా ఉంటున్నారా లేదా అనే విషయంపై ఆరా తీసినట్లు తెలియజేశారు, సూపర్డెంట్ నాగమహేశ్వరి కంటి వైద్యురాలయుండి ఒక్క పూట కూడా కంటి పరీక్షలు చేసిన దాఖలాలు లేవని ఓపి చూడటం లేదని ఫిర్యాదులో పేర్కొని ఉండటంతో ఆ కోణంలో దర్యాప్తు చేపట్టినట్లు మజీదా బేగం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యులు నాగ మహేశ్వరి, సంజీవ్ కుమార్, ప్రభుత్వ వైద్యశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ వికలాంగుల దినోత్సవం



కనిగిరి, మేజర్‌న్యూస్: 65వ ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా స్థానిక వికలాంగుల హక్కుల వేదిక కార్యాలయంలో దద్దాల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వైసీపీ ఇన్చార్జి నారాయణ యాదవ్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 100 మంది వికలాంగులకు దుప్పట్లు గొడుగులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ ,మాజీ పిడిసిసి బ్యాంక్ చైర్మన్ వైఎం ప్రసాద్ రెడ్డి, ఎంపీపీ దంతులూరి ప్రకాశం, కనిగిరి జెడ్పిటిసి కస్తూరి రెడ్డి, వికలాంగుల హక్కుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు దూళిపాళ్ల మల్లిఖార్జునరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ మాణిక్యాలరావు, మాజీ ఏఎంసీ చైర్మన్ చింతగుంట్ల సాల్మన్ రావు, వార్డ్ కౌన్సిలర్లు శ్రీరాం సతీష్, దేవరాజ్, టౌన్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు చింతగుంట్ల కిషోర్, సీనియర్ నాయకులు గోవర్ధన్ రెడ్డి, అందుల సంఘం అధ్యక్షుడు పాలడుగు నాగేశ్వరరావు, దళిత హక్కుల వేదిక జిల్లా అధ్యక్షులు గోన దానయ్య, వికలాంగుల హక్కుల వేదిక కార్యదర్శి వేముల మైనర్ బాబు, వికలాంగులకు వేదిక మహిళా అధ్యక్షురాలు శ్రీరామలక్ష్మి, వెంకటేశ్వర్ రెడ్డిగంట సుజాత, శ్రీనివాసులు రెడ్డి, వైసీపీ మహిళా నాయకురాలు నాగమణి, భారతి, వికలాంగులు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీఐఐసీ ఛైర్మన్ రామరాజుతో ఏలూరి భేటీ



పర్చూరు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ చైర్మన్ మంతెన రామరాజుతో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు భేటీ అయ్యారు. మంగళగిరిలోని ఏపీఐఐసీ కార్యాలయంలో మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యతో కలిసి ఎమ్మెల్యే ఏలూరి పర్చూరు నియోజకవర్గంలో పారిశ్రామిక అభివృద్ధిపై మంగళవారం చర్చించారు. ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం పారిశ్రామిక అభివృద్ధికి పెద్దపీట వేస్తుందన్నారు. పర్చూరు నియోజకవర్గంలో పరిశ్రమలు వాణిజ్య అభివృద్ధికి సహకరించాలని చైర్మన్‌ను కోరారు. పర్చూరు నియోజకవర్గ వ్యవసాయ ఆధారిత నియోజకవర్గం అని, యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ప్రణాళికలు రూపొందించాలన్నారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలన్నారు. పరిశ్రమల అభివృద్ధికి పర్చూరు నియోజకవర్గంలో అనేక అవకాశాలు ఉన్నాయని, దానిని సద్వినియోగం చేసుకునేందుకు అన్ని అర్హతలు కలిగిన యువత సిద్ధంగా ఉన్నారన్నారు. పారిశ్రామిక అభివృద్ధికి మరిన్ని ప్రోత్సాహకాలు అందించి యువతకు బంగారు బాటలు వెయ్యాలన్నారు. యువత స్వశక్తితో ఎదిగేందుకు అత్యధిక ప్రోత్సాహకాలు అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. వివిధ రంగాలలో ఆసక్తి కనబరిచే యువతను వారి ఆలోచనలకు అనుగుణంగా మార్గం నిర్దేశం చేయాలన్నారు. పర్చూరు నియోజకవర్గంలో పారిశ్రామిక అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని చైర్మన్ రామరాజు తెలిపారు.

## కుక్కల దాడిలో చనిపోయిన గొర్రెల బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలి



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని చిలకపాడు గ్రామంలో నిన్న సాయంత్రం మూడు గంటల సమయంలో దళిత కాలనీ దొడ్లో ఉన్న 20 గొర్రె పిల్లలపై కుక్కలు దాడి చేసి 14 గొర్రె పిల్లలను కొరికి చంపాయి, మిగతా వాటికి గాయాలు అయ్యాయి. వీటి నష్టం సుమారు లక్ష రూపాయల వరకు ఉంటుందని బాధితులు తెలిపారు సంవత్సరం కష్టమంతా ఈ రూపంలో పోవడంతో బాధితులు వాపోతున్నారు, కనుక రాష్ట్ర ప్రభుత్వం బాధిత కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని, చనిపోయిన ఒక్కొక్క గొర్రెకు 6వేలరూపాయలు నష్టపరిహారం అందించాలని, గాయాలైన వాటికి వైద్య సహాయం అందించాలని, ఏపీ గొర్రెలు, మేకల పెంపకం దారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి కిలారి పెద్దబ్బాయి, రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు నెరుసుల వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షులు అన్నవరపు శేషారావు తదితరులు పాల్గొన్నారు.

## కొల్లూరు భవిత కేంద్రమునందు అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం



కొల్లూరు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన కొల్లూరు భవిత కేంద్రం నందు అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. భవిత కేంద్రము నందు మండలంలోని 6 -18 సంవత్సరాలు వయసు గల దివ్యాంగులకు కాట్రగడ్డ అరవింద్ కుమార్ ,విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయు లు పర్యవేక్షణలో ఆటలు పోటీలు నిర్వహించడం జరిగినది

## నాగరాజుపాలెంలో 75 శాతం సభ్యత్వాలు పూర్తి



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలంలోని నాగరాజుపాలెంలో 75 శాతం సభ్యత్వాలు పూర్తి అయినట్లు టీడీపీ నాయకులు నాగూల్ మీరావలి తెలిపారు.ఇంటింటికి తిరిగి సభ్యత్వలను గ్రామ పార్టీ అధ్యక్షులు షేక్ నాగుల్ మీరావళి(బుజ్జి) చేయించారు. ఇప్పటికే నాగరాజు పాలెంలో 75% సభ్యత్వాలను నాగుల్ మీరావళి చేశారు.ఈ కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గం ఐటిడిపి ఉపాధ్యక్షులు ఆట్ల బాల శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శబరిమలై తరలిన అయ్యప్పస్వాములు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలంలో అయ్యప్ప స్వాములు ఇరుముడి కార్యక్రమాలు వేగవంతమయ్యాయి. 41 రోజుల దీక్ష పూర్తి చేసుకున్న అయ్యప్ప స్వాములు ఇరుముడితో శబరిమల అయ్యప్ప స్వామి వద్దకు వెళ్లి దర్శనం చేసుకునేందుకు తరలివెళ్లారు.కర్లపాలెం తెలగపాలెం రామాలయంలో గురుస్వామి పిచ్చయ్య ఆధ్వర్యంలో విడుముళ్లు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి మాలధారణ చేసిన అయ్యప్ప స్వాములు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవ శుభాకాంక్షలు



సింగరాయకొండ, మేజర్ న్యూస్: ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవ సందర్భంగా సింగరాయకొండలో గల భవిత కేంద్రం పాఠశాల యందు గల దివ్యాంగుల విద్యార్థుల మధ్య తెలుగుదేశం పార్టీ విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర కార్యదర్శి షేక్.అబ్దుల్ అజీమ్ దివ్యాంగుల దినోత్సవాన్ని జరుపుకున్నారు.విద్యార్థులతో కేక్ కట్ చేయించారు.బిస్కెట్లు,బాక్సులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో షేక్.అబ్దుల్ అజీమ్ మాట్లాడుతూ జగన్ ప్రభుత్వంలో ఏనాడు దివ్యాంగుల గురించి వారి భావోగుల గురించి పట్టించుకోలేదని,అంతేగాక దివ్యాంగుల దినోత్సవ శుభాకాంక్షలు కూడా చెప్పలేని ముఖ్యమంత్రిగా జగన్ రికార్డు ఎక్కారని తెలిపారు.ముఖ్యమంత్రి గా చంద్రబాబునాయుడు గారు వీరు వికలాంగులు కారు వీరిలో ప్రతిభ ఉన్నదని గ్రహించి వారిని విభిన్నప్రతిభావంతులుగా నామకరణం చేసిన ఘనత నారా చంద్రబాబు నాయుడు గారిది.ఈ కూటమి ప్రభుత్వంలో దివ్యాంగులకు అన్ని విధాలుగా ఆదుకుంటున్న ఏకైక ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వమేనని దివ్యాంగుల పింఛన్లు పెంచి ఏ రాష్ట్రంలో లేనటువంటి విధంగా దివ్యాంగులను ఆదుకుంటున్న ఏకైక ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వం.అంతే కాకుండా దివ్యాంగులకు కనిపించే దైవం నారా చంద్రబాబునాయుడు గారని తెలుగుదేశం పార్టీ విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర కార్యదర్శి షేక్.అబ్దుల్ అజీమ్ అన్నారు. ఈ కార్యక్రమం లో సింగరాయకొండ మండల విద్యా శాఖాధికారి కె.శ్రీనివాస రావు, రామి రెడ్డి గారు, రాంబాబు,తదితరులు పాల్గొన్నారు

# భవిత కేంద్రంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం



అద్దంకి మేజర్ న్యూస్. స్థానిక భవిత కేంద్రంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు స్థానిక సత్రంబడి ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలు యం.వేదవతి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖాధికారి భూదాటి సుధాకరరావు పాల్గొని ఆటపాటలలో మరియు సాంస్కృతిక కార్యక్రమంలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు.అనంతరం సుధాకరరావు మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలుగల విద్యార్థులు అన్ని రంగాలలో బాగా రాణిస్తున్నారని, వారికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందిస్తే ఇంకా అభివృద్ధి చెందుతారని తెలియజేసారు. అద్దంకి భవితా కేంద్రం ఉమ్మడి ప్రకాశంలో మోడల్ కేంద్రంగా అభివృద్ధి చెందిందని, ఇక్కడ పనిచేసే ఉపాధ్యాయులు అంకిత భావంతో పనిచేస్తున్నారని, రెండు రోజులలో విద్యార్థులు అందరికి అలవెన్స్ లు వారి తల్లుల ఖాతాలో జమకావడం జరుగుతాయని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు ప్రసంగించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ధనలక్ష్మి, కొండమ్మ, మస్తాన్ వలి, అన్నపూర్ణ, సువర్చల, కవితాలక్ష్మి, ఆంజనేయులు, ఐ.ఈ. డి.యెస్.యెస్.రామమోహన రెడ్డి, ఐ.ఈ. ఆర్.టీ.ఉపాధ్యాయులు కొంగల శ్రీనివాసు, పాలపర్తి యోనా, సి.ఆర్.పీ.రామమకృష్ణ, పాల్గొన్నారు.

# వైన్స్ లైసెన్స్ యజమానులు ఎక్సైజ్ చట్టాలను తప్పక పాటించాలి



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: ఎక్సైజ్ చట్టాలను తప్పకుండా పాటించాలని ఎక్సైజ్ సూపర్నెంట్ బి. వెంకటేశ్వర్లు వైన్ షాప్ లైసెన్స్ దారులకు సూచించారు. ఈ సందర్భంగా మంగళవారం నగరం ఎక్సైజ్ కార్యాలయాన్ని ఆయన సందర్శించి రికార్డులను పరిశీలించి వైన్ షాపు యజమానులకు చట్టాలపై పలు సూచనలు ఇచ్చి హెచ్చరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కార్యాలయ పరిధిలోని రికార్డులను విధిగా నిర్వహించాలని స్టేషన్ పరిధిలో ఉన్న జి సి ఆర్, ఎన్డీపిఎల్, ఎన్ డి పి ఎస్ కేసులను పరిశీలించారు. రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసి పలు చూశనలు చేశారు. గత నెల మద్యం అమ్మకాలు, నిలవలపై ఆరాతీశారు. ఈ సమావేశంలో స్థానిక ప్రావిషన్ మరియు ఎక్సైజ్ సీఐ మార్తూరి శ్రీరామ్ ప్రసాద్, సిబ్బంది, మరియు లైసెన్స్ దారులు పాల్గొన్నారు.

# బాపట్ల జూనియర్ కళాశాలలో వ్యవసాయ విద్యా దినోత్సవం



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్ : బాపట్ల డాక్టర్ ఎన్టీఆర్ కాలేజ్ ఆఫ్ ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ సిబ్బంది (సీఎఫ్ఎస్టీ)లోని ఎస్ఎం బాలికల ప్రభుత్వ జూనియర్ కళాశాల, బాపట్లలోని శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో వ్యవసాయ విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.స్వతంత్ర భారత తొలి రాష్ట్రపతి, కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి డాక్టర్ రాజేంద్రప్రసాద్ జయంతిని పురస్కరించుకుని ఈ వేడుకలు జరిగాయి. వేడుకల సందర్భంగా కళాశాల సిబ్బంది వ్యవసాయ విశిష్టతను, వివిధ అంశాలను విద్యార్థులకు వివరించారు. వ్యవసాయం యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేయడానికి ఈ రంగంలో వృత్తిని కొనసాగించడానికి వారిని ప్రేరేపించారు.వ్యవసాయం దాని అనువర్తనాల గురించి తెలుసుకోవడానికి విద్యార్థులు ఆసక్తిని కనబరచడంతో ప్రాధాకరంగా జరిగాయి. విద్యార్థులు తమ దైనందిన జీవితంలో వ్యవసాయానికి గల ప్రాధాన్యతను, దేశ వ్యవసాయాభివృద్ధికి తోడ్పడడంలో వారు పోషించగల పాత్రను అర్థం చేసుకోవడానికి ఈ కార్యక్రమం గొప్ప అవకాశంగా నిలిచింది. వ్యవసాయ విద్యా దినోత్సవాన్ని జరుపుకోవడంలో సహకరించిన ఎస్ఎం బాలికల ప్రభుత్వ జూనియర్ కళాశాల, శ్రీ చైతన్య జూనియర్ కళాశాల యాజమాన్యం, విద్యార్థులకు కళాశాల సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు. డాక్టర్ సిహెచ్ సోమేశ్వరరావు అసిస్టెంట్ ప్రొఫెసర్, డాక్టర్ ఈ గౌతమి అసిస్టెంట్ ప్రొఫెసర్, డాక్టర్ పి అరుణ కుమారి అసిస్టెంట్ ప్రొఫెసర్ పాల్గొని క్లుప్తంగా వివరించారు.

## నల్లగుంట్ల, కొర్రప్రోలులో పొలం పిలుస్తుంది



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని నల్లగుంట్ల, కొర్రప్రోలు గ్రామాలలో వ్యవసాయ శాఖ వారు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి.జవహర్‌లాల్ నాయక్ గ్రామంలో సాగు చేసిన మినుము, మిరప పంటలను సందర్శించడం జరిగింది. మిరప పంటలో కుచ్చు ముడత ఎక్కువగా వస్తుందని రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వ్యవసాయ శాఖలో అమలు అవుతున్న ప్రధాన మంత్రి పసల్ భీమా పథకం రబీ 2024 కింద మినుము, జొన్న, మొక్కజొన్న, వరి, శనగ, మిరప పంటలను సిఎస్‌సి సెంటర్ నందు ఈ నెల 15వ తేదీ లోపు నమోదు చేసుకోవాలని, నమోదు చేసుకొన్నా పంటలను ఈ పంట నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ ఓ.చైతన్య కుమార్, విహెచ్ఎ మల్లు నాయక్, ఏ.పీ. సిఎన్.ఎఫ్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## జర్మనీలో నర్సింగ్ ఉద్యోగ అవకాశములు

**- శిక్షణ, ఉద్యోగం -**

బాపట,మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏ.పి.ఎస్.ఎస్.డి.సి )-ఓఎంసీఏపి - సి యు ఆర్ ఎ పర్సనల్ వారి సంయుక్త ఆధ్వర్యంలో జర్మనీ లో స్టాఫ్ నర్సెస్ గా ఉపాధి అవకాశం కల్పిస్తారు. ఇందు కొరకు అభ్యర్థులు 20-35 వయస్సు కలిగి కనీసం 2 సంవత్సరాలు సాధారణ ఆసుపత్రులలో అనుభవం కలిగి జర్మన్ భాష నేర్చుకొనుటకు ఆసక్తి కలిగి ఉండాలి అని పేర్కొన్నారు. శిక్షణా స్థలం నర్సింగ్ ప్రభుత్వ కళాశాల , గుంటూరు శిక్షణ తరగతుల సమయం షెడ్యూల్: నర్సింగ్ ప్రభుత్వ కళాశాల , గుంటూరు తరగతులు 06 డిసెంబర్ 2024 న ప్రారంభమవుతాయి. ఉ.09గం // ల నుండి సా.5గం // ల వరకుశిక్షణా కాలం: 6 నెలలు
రిజిస్ట్రేషన్ చివరి తేదీ: 05-12-2024
మరిన్ని వివరాలకు: 8978886348, 9988853335నందు సంప్రదించగలరు.

## చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం పాతనందయపాలెం గ్రామంలోని భార్గవి హైస్కూల్ లో జిల్లా ఎస్పీ ఆదేశాలతో విద్యార్థులకు సైబర్, క్రైమ్, బాల్య వివాహాల పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రవీంద్ర మాట్లాడుతూ చట్టాల గురించి తెలుసుకోవలసి ఉందన్నారు. పాఠశాలలో ఈవ్ టీజింగ్ కు పాల్పడి కేసు నమోదు అయితే సదరు విద్యార్థులు ప్రభుత్వ ఉద్యోగాలకు కూడా అనర్హులు అవుతారన్నారు.ఈ కార్యక్రమంలో భార్గవి స్కూల్ అధినేత పేరాల వెంకట సురేష్,మహిళా పోలీస్ ఆనందకుమారి తదితరులు పాల్గొన్నారు

## సీజనల్ వ్యాధులపై జాగ్రత్తగా ఉండాలి



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని చింతల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, దోర్నాల సబ్ యూనిట్ పరిధిలో మంగళవారం ఆశా డే మీటింగ్ జరిగినది. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ సిహెచ్ రమేష్ బాబు, మలేరియా సూపర్వైజర్ కందుల ఇశ్రాయేలు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ ఇల్లు, ఇంటి పరిసరాలలో నిల్వ నీరు లేకుండా చూసుకోవాలని తద్వారా సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగ్యూ, చికన్ గున్యా, ఫైలేరియా, మెదడు వాపు వ్యాధులు రాకుండ ఉంటాయని చెప్పారు. సీహెచ్ఓ మంత్రు నాయక్, పీ.హెచ్.యన్ సూర్య కుమారి, సూపర్వైజర్లు సత్యనారాయణ రెడ్డి, పద్మావతి మాట్లాడుతూ ఆసుపత్రిలో కాన్పులు జరిగేటట్లు చూడాన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్‌లు భరత్ భూషణ్, జె.వేంకటేశ్వర రెడ్డి, ఏ.ఎన్.ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

## వెలిగండ్లలో కుంభవర్షం



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండలంలోని వివిధ గ్రామాల్లో మంగళవారం సాయంత్రం అతి భారీ వర్షం కురిసింది ఇమ్మడిచెరువు, రాళ్లపల్లి, గన్నవరం, రామ గోపాల పురం, రామలింగాపురం, వెలిగండ్ల, కంకణం పాడు, మరపగుంట్ల, కొటాలపల్లి గ్రామాల్లో భారీగా కురి సి కుంటల్లోకి చెక్ డ్యాములు పూర్తిగా నిండినవి గోకు లంలో మల్లరాజు పల్లి గోకులం మధ్యలో ఉన్న పోతురా జు వంక భారీగా గంటపాటు గ్రామాలకు రాకపోకలు ఆగినవి. ఈ సంవత్సరానికి ఇదే భారీ వర్షం అని రైతులు తెలుపుతున్నారు. ఈ వర్షం వల్ల కేవలం కందికి మాత్రమే మేలు జరుగుతుందని, శనగ, పొగాకు పొలాల్లో నీరు నిలబడి శనగ పూర్తిగా నాశమైనది. శనగలు పైరును మరల రైతులు విత్తాలని అనుకుంటు న్నారు. ఈ భారీ వర్షం వల్ల పొగాకు రంగు రాదని అంటున్నారు.

## అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం



పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: మండలంలో మండల విద్యాశాఖ అధికారి యం.ఇందిరా ప్రసాద్ ఆధ్వర్యంలో భవిత కేంద్రం ఘనంగా నిర్వహించారు. ముందుగా ర్యాలీ నిర్వహించి అనంతరం కేక్ కట్ చేసి దివ్యాంగ విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారి ఇందిరా ప్రసాద్ మాట్లాడుతూ దివ్యాంగులకు ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను ఉపయోగించు కావాలని వారిని సమాజంలో చిన్న చూపు చూడకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృపాదానం, ఉపాధ్యాయులు సాల్మన్, కోటేశ్వర రావు, కీర్తి, కార్యాలయ సిబ్బంది సత్య నారాయణ, సుబ్బారెడ్డి, విద్యార్థిని తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## తెగుళ్ల నివారణకు జాగ్రత్తలు పాటించాలి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని బాలుపల్లి కొట్టాలు, దర్శి తిమ్మక్కపల్లి గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయా గ్రామాల్లో మండల వ్యవసాయ అధికారి బి.సంపత్ కుమార్, సిబ్బంది పంటలను పరిశీలించి తెగుళ్ల నివారణకు పంటల అధిక దిగుబడికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా రైతులతో సమావే శమై ప్రస్తుతం తుఫాను ప్రభావంతో వర్షాలు పడుతు న్నందున వరికోతలు చేపట్టరాదని జాగ్రత్తలు పాటించాలి ప్రభుత్వ వ్యవసాయ పథకాలు ఉపయోగించుకోవాలని ఈపంట నమోదు, ఫసల్ భీమా చేయించుకోవాలని వ్యవసాయ అధికారి అన్నారు. ఈ కార్యక్రమంలో సంపత్ కుమార్, ఏఇఓ పి.శ్రీనివాసులు, సిబ్బంది జి.రామశారద, షేక్ పర్వీన్ బేగం, రవి, రైతులు పాల్గొన్నారు.

## మద్యం సీసాలు కలిగిన వ్యక్తి అరెస్టు

టంగుటూరు, మేజర్‌న్యూస్: జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్, ఒంగోలు డి.ఎస్.పి రాయపాటి శ్రీనివాసరావు, సింగరాయకొండ సిఐ హాజరత్తయ్య ఆదేశాల మేరకు స్థానిక ఎస్సై వి.నాగమల్లేశ్వరరావు ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది టంగుటూరు ఫ్లైఓవర్ సమీపమున మంగళవారం తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ క్రమంలో వెస్ట్ పోతులు చెంచయ్య నగరకు చెందిన షేక్ చిన్న మౌలాలి వద్ద 5 అక్రమ మద్యం సీసాలు ఉండగా అతనిని అదుపులోకి తీసుకొని అరెస్ట్ చేసి మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

# మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులుకి స్కిల్డ్ వేతనాలు అమలు చేయాలి




రేపల్లె, మేజర్‌న్యూస్: మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులకు స్కిల్ వేతనాలు అమలు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ మణి లాల్ డిమాండ్ చేశారు.మంగళవారం రాష్ట్రకమిటీ పిలుపు మేరకు మున్సిపల్ ఆఫీస్ వద్ద విరామ సమయంలో ధర్నా నిర్వహించి కమిషనర్ కె.సాంబశివరావు కు వినతిపత్రం అందచేశారు.ఈ సందర్భంగా మణిలాల్ మాట్లాడుతూ రాష్ట్రంలోని 123 మున్సిపాలిటీలలో ఇంజనీరింగ్ విభాగాలైన వాటర్ సప్లై స్ట్రీట్ లైటింగ్ టౌన్ ప్లానింగ్,ఫిట్టర్, మెకానిక్,డ్రైవర్,టర్న్ కాక్,ఫంచరింగ్ వెల్డర్, పెయింటర్, గార్డినర్,కంప్యూటర్ ఆపరేటర్,వెట ర్నరీ,సెక్యూరిటీ గార్డ్స్, వాచ్ మెన్స్ తదితర విభాగాలకు చెందిన సుమారు 13వేలమంది కార్మికులు 20 నుండి 25 ఏళ్లుగా ప్రజలకు ప్రభుత్వం తరపున సేవలు అందిస్తున్నారు. వీరికి 2018సంవ త్సరం వరకు పారిశుద్ధ్య కార్మికులతో పాటు సమానంగా జీతాలు చెల్లించారు,కానీ ప్రస్తుతం పారిశుధ్య కార్మికుల కంటే తక్కువ వేతనాలు చెల్లించటం వల్ల ఆర్థిక ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారు,కావున జీవో ఎంఎస్ నెంబర్ 36,తేది.1/3/2024 ప్రకారం ఇంజనీరింగ్ కార్మికులకు జీతాలు చెల్లించాలి.కాంట్రాక్టువర్కర్స్ రెగ్యులేషన్ అండ్ అబాలిషన్ యాక్టు-1970,ప్రకారం శాశ్వత స్వభావం కలిగి ప్రమాదకరమైన విధులు నిర్వహిస్తున్న మున్సిపల్ పారిశు ద్ధ్య,ఇంజనీరింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని కోరారు.

# ఘనంగా ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం



భట్టిప్రోలు,మేజర్ న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు శివారు అద్దేపల్లి గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాల లో మంగళవారం ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రత్యేక అవసరాలు గల చిన్నారులకు ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవంను ఘనంగా నిర్వహించారు.సమగ్ర శిక్ష ఆంధ్రప్రదేశ్ వారి ఉత్తర్వుల మేరకు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు కొడాలి కాంతారావు అధ్యక్షులుగా పాల్గొన్నారు.అలాగే చిన్నారులకు బిస్కెట్లు అందజేసి వారి అభివృద్ధికి తగు సూచనలు అందించారు. అనంతరం పాఠ శాల ప్రధానోపాధ్యాయురాలు హనీలా ప్రశాంతి మాట్లాడు తూ సమగ్ర శిక్ష కార్యక్రమం ద్వారా చిన్నారులకు అంది స్తున్న ప్రత్యేక విద్య మరియు ఆటపాటలతో కలిపి వివిధ సదుపాయాలు అందించడం వారి అభివృద్ధికి దోహదప డుతుంద న్నారు.ఇటు వంటి చిరస్మరణీయ కార్యక్రమాన్ని తల్లిదండ్రులు వారి వారి పిల్లలకు తగిన మనో ధైర్యం కలిగి ఉండి చిన్నారుల అభివృద్ధికి తోడ్పడుతాయన్నారు.ఈ సంద ర్భంగా చిన్నారులకు వారి సామర్థ్యానికి తగిన ఆటల పోటీ లు,పలు చిత్రపటాలకు రంగులు వేయించడం వంటివి నిర్వహించి బహుమతులు ప్రధానం చేయడమైనది.ఈ కార్య క్రమంలో డి మేరీ ఇవాంజికల్ ,కే రత్నాకర్,చిన్నారులు, చిన్నారుల తల్లిదండ్రులు మరియు పారా టీచర్స్ పాల్గొన్నారు.

# పొలం పిలుస్తుంది నిర్వహించిన హెచ్.ఓ రమేష్



తర్లుపాడు, మేజర్ న్యూస్: మండలంలోని గానుగపెంట, మరియు పోతలపాడు ,గ్రామాల యందు పొలం పిలుస్తుంది కార్యక్రమం వ్యవసాయాధికారి వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మిరప మరియు కంది పంటను పరిశీలించి, రైతులకు మిరప పంటలో చేపట్టవలిసిన సస్యరక్షణ చర్యలు మరియు రాబోవు వర్షాలకు ఉద్యాన పంటల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు కూడా తెలియజేశారు .ఈ కార్యక్రమంలో మిరపంటగురించితెలియజేస్తూమిరప పంటలో కుచ్చు ముడత నివారణకు కాంప్లెక్స్ ఎరువుల రూపంలో భాస్వరం ఎక్కువగా వేయడం వల్ల ఇతర సూక్ష్మ పోషకాలు మొక్కకు అందకుండా చేస్తుందని, అందువలన కొత్తగా పుట్టే ఆకులు పూర్తిగా విప్పారకుండా ఈకుచ్చుముడత వస్తుందని, ఇది దోమ లేదా నల్లి వలన వచ్చే ముడత కాదని, రైతులు ఈ ముడత దోమ వలన వచ్చిందని విపరీతంగా దోమకు సంబంధించిన మందులు వాడుతున్నారు, కాని ఆ ముడత తగ్గదని. దీని నివారణకు కాల్షియం నైట్రేట్ ఏ 1 కేజీ మరియు మెగ్నీషియం సల్ఫేట్ ఏ 1 కేజీ మరియు బోరాన్ ఏ 0.5 కేజీ ఎకరానికి చొప్పున కలిపి స్ప్రే చేయాలని, ఇలా రెండు నుంచి మూడు సార్లు 5 రోజుల వ్యవధిలో స్ప్రే చేయాలని తెలిపారు. ఈ పథకానికి అర్హులని, కావలసిన రైతులందరూ సంబంధిత పత్రాలతో రైతు సేవ కేంద్రంలో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సహాయక సిబ్బంది ,ముని కాశయ్య, మనోజ్, శ్వేత మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై మరో భారం మోపొద్దు



మార్కాపురం, మేజర్‌న్యూస్: ఇప్పటికే నిత్యసవర వస్తువు ధరల పెరుగుదలతో జీవనం అస్తవ్యస్తంగా కొనసాగిస్తున్న సామాన్యుడిపై విద్యుత్ ఛార్జీల పెంచి కుంగదీయవద్దని ఏపీలోని కూటమి ప్రభుత్వానికి వైసీపీ మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ గౌస్ మోహిద్దీన్ సూచించారు. విద్యుత్ ఛార్జీలను పెంచిన కూటమి ప్రభుత్వం పేద ప్రజలపై భారం వేసేందుకు సిద్ధమవుతో ందని, ఇది ఏమాత్రం సరైంది కాదని ఆయన పేర్కొన్నారు. పేదలను ఆదుకొంటామని అధికారంలోకి వచ్చిన సర్కార్ ఆదుకోవాల్సింది పోయి మరింత కుంగదీసేందుకు సిద్ధమవు తోందని ఆయన విమర్శించారు. ఇప్పటికే పెరిగిన ధరలతో ప్రజలు సతమతమవుతుంటే మరోవైపు అకాల వర్షాలు వంటి అనార్థాలతో జనజీవనం మరింత దుర్లభంగా మారిందని ఆయన చెప్పారు. ఈ సమయంలో ప్రజలను ఉదారంగా ఆదుకోవాల్సిన ప్రభుత్వం మరింత భారం మోపేలా విద్యుత్ ఛార్జీలను పెంచే దిశగా అడుగులేయడం శోచనీయమన్నారు. ఇది ముమ్మాటి కి ప్రజల పట్ల ప్రభుత్వం అనుసరి స్తున్న ఆరాచక చర్యగానే చూడాల్సివస్తుందన్నారు. విద్యుత్ ఛార్జీలు పెంచే నిర్ణయం కూటమి సర్కార్ వెనక్కి తీసుకోకపోతే మాత్రం గతంలో మాదిరి విద్యుత్ ఉద్యమం కారణంగా చంద్రబాబు సర్కార్ ఎలా కూలిందో ఇపుడూ అదే పరిస్థితి ఉత్పన్నమవుతుందని సయ్యద్ గౌస్ మోహిద్దీన్ హెచ్చరించారు.

## ప్రపంచ వికలాంగుల దినోత్సవ వేడుకలు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం ఇందిరానగర్ లోని భవితా సెంటర్లలో ప్రపంచ దివ్యఅంగులకు దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విభిన్న ప్రతిభావంతుల విద్యార్థులకు మ్యూజికల్ ఛైర్స్ ,డ్రాయింగ్ ,త్రో ఆన్ ద బాల్ ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేసారు. ఈ కార్యక్రమంలో ఎం ఈ ఓ మనోరంజని, భవితా సెంటర్ ఉపాధ్యాయరాలు లక్ష్మీప్రసన్న, పాఠశాల ప్రధానోపాధ్యాయరాలు శైలజ,ఫిజియోతెరిపిస్ట్ శ్రీధర్, జాన్,లక్ష్మిచందన తదితరులు పాల్గొన్నారు.

## బధిరుల పాఠశాలలో దివ్యాంగుల దినోత్సవం



అద్దంకి, మేజర్‌న్యూస్: రోటరీ క్లబ్ అఫ్ సింగరకొండ, అద్దంకి మండల న్యాయ విజ్ఞాన సదస్సు సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వ హించారు.చైతన్య బధిరుల పాఠశాలలో జరిగిన ఈ కార్యక్రమంలో 76శాతం వినికిడి లోపం వున్న దివ్యాంగ విద్యార్థిని ఉప్పలపాటి పద్మకు రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య సౌజన్యం తో 7 వేలు విలువైన హియరింగ్ ఎయిడ్ పరికరం అందించారు. ఈ కార్యక్రమం లో రోటరీ కార్యదర్శి చుండూరి మురళీసుధా కం రావు, సందిరెడ్డి శ్రీనివాసరావు, న్యాయ వాదులు ప్రకాష్, మార్తశ్రీనివాస్, ప్రిన్సిపా ల్ పూనూరి ఆరోగ్యం, ఉపాధ్యా యుడు సురేంద్ర తదితరులు పాల్గొన్నారు. దివ్యాంగ విద్యార్థులకు ప్రభుత్వం కల్పించే సౌకర్యాలతో పాటు, దాతలు ఇచ్చే సహాయసహకారాలు వినియోగిం చుకోవాలని రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య, ప్రకాష్, శ్రీనివాస్ పేర్కొన్నారు.

## సోము శంకర్‌రెడ్డికి వెంకయ్య నివాళి



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని రెడ్డిపాలెం గ్రామం వైసిపి సీనియర్ నాయకుడు గ్రామ సర్పంచ్ తనయుడు సోము శంకర్ రెడ్డి అనా రోగ్యంతో మృతి చెందాడు. అయితే ఈ విషయం తెలుసుకున్న కొండెపి నియోజ కవర్గం వైసీపీ మాజీ సమన్వయకర్త మాజీ పిడిసిసి బ్యాంక్ చైర్మన్ డాక్టర్ మాదాసి వెంకయ్య మంగళవారం మృతి చెందిన సోము శంకర్ రెడ్డి మృతదేహాన్ని పూలమాలవేసి నివాళులర్పించారు. అయితే శంకర్ రెడ్డి ఆరోగ్యం గల కార ణాలు వాళ్ళ తల్లిదండ్రులను అడిగి తెలుసుకున్నారు. వీరి వెంట పైడిపాడు సర్పంచ్ నాగినేని భాస్కర్ చౌదరి, జరుగుమల్లి వైసిపి సీనియర్ నాయకు డు డి.శంకర్ రెడ్డి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

## వికలాంగుల హక్కుల సాధనకు కృషి



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: వికలాంగుల హక్కుల సాధన ప్రతి ఒక్కరు కృషి చేయాలని సర్పంచ్ తాతపూడి సురేష్ బాబు కోరారు. మంగళవారం మండల ంలోని ప్రాథమిక పాఠశాలలో ప్రపంచ వికలాంగుల హక్కుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ క్రమంలో కేక్ కట్ కట్ చేసి పంచిపెట్టారు. అనంతరం బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఐఆర్టీలు తిరుపతిరెడ్డి, విద్యాలత పాల్గొన్నారు.

# సుస్థిరాభివృద్ధి లక్ష్యాల స్థానికీకరణ శిక్షణలు



బాపట్ల, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ నిధులతో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి పంచాయతీరాజ్ శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో విస్తరణ శిక్షణ కేంద్రం బాపట్ల పరిధిలో గల నాలుగు జిల్లాలకు (ప్రస్తుత ఏడు జిల్లాలు ) సంబంధించిన సుస్థిరాభివృద్ధి లక్ష్యాల స్థానికీ కరణ అను అంశంపై జిల్లా స్థాయి శిక్షణలు జిల్లా పంచాయతీ వనరుల కేంద్రము లలో సీఈఓ జిల్లా పరిషత్ ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్, జిల్లా పంచాయతీ అధికారి ఆధ్వర్యంలో ఈనెల 04-12-2024 నుండి07-12-2024 ల లో జిల్లాలో జరగనున్నవి. అందులో భాగంగా ఆయా జిల్లాలకు చెందిన శిక్షణ కేంద్రాలలో పైన తెలిపిన తేదీలలో బి ఎల్ ఎం టి ఎస్ శిక్షణలు ఏర్పాటు నిర్వహించుటకు ఏర్పాటు చేయడమైనది అని తెలిపారు. ఇందులో భాగంగా ప్రస్తుతం జరగబోయే జిల్లా స్థాయి శిక్షణలో బి ఎల్ ఎం టి ఎస్ గా సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు సాధనకు సంబంధించిన వివిధ డిపార్ట్మెంట్ల అధికారులు ప్రతి మండలం నుండి ఆరుగురు చొప్పున పంచాయితీ కార్యదర్శి, విస్తరణ అధికారి, సూపర్వైజర్, అసిస్టెంట్ ఇంజనీర్ మండల స్థాయి అధికారులు ఈ శిక్షణ పొంది తదుపరి 10-12-2024 నుండి19-12-2024 వరకు మండల స్థాయిలో మండలాలలో ఉన్న అందరూ మండల స్థాయి అధికారులకు, అన్ని గ్రామపంచాయతీ సర్పంచులకు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులకు శిక్షణ ఇస్తారని తెలిపారు.ఈ శిక్షణల ద్వారా క్షేత్రస్థాయి వరకు సరైన అవగాహన లభిస్తేనే ద్దీ మాటిక్ జిపిడీపీ ప్రక్రియ సక్రమ తయారీ, అమలు కార్యక్రమాల ద్వారా 2030 నాటికి సాధించవలసిన సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధనకు మార్గం సుగమం కాగలద అన్నారు.

## సమాచార హక్కు చట్టంపై అవగాహన



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని వీరేపల్లి, అలగాయపాలెం రైతు సేవ కేంద్రాల్లో సమాచార హక్కు చట్టంపై మండల వ్యవసాయాధికారిణి బి.తిరుమల జ్యోతి మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం 2005లో అమల్లోకి వచ్చిందని, ఈ చట్టం ద్వారా తమకు కావలసిన సమాచారాన్ని ప్రభుత్వ కార్యాలయాల నుంచి ప్రతి ఒక్కరు తెలుసుకోవచ్చని ఆమె తెలిపారు. ఈ చట్టం ద్వారా సమాజంలో అవినీతిని అరికట్టడం, ప్రభుత్వం వాటి విభాగాలు ప్రజలకు జవాబుదారీతనం, పారదర్శకత ప్రభుత్వ కార్యక్రమాలు సమర్థవంతంగా నిర్వహించడం సమాచార హక్కు చట్టం ముఖ్య ఉద్దేశాలు అని ఆమె తెలిపారు.

## జిల్లా గ్రంథాలయంలో మాజీ రాష్ట్రపతి డా.బాబూ రాజేంద్ర ప్రసాద్ జయంతి



ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లా కేంద్ర గ్రంథాలయం ఒంగోలు నందు భారత దేశపు మొట్ట మొదటి రాష్ట్రపతి స్వర్గీయ డాక్టర్ బాబూ రాజేంద్ర ప్రసాద్ 140వ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కాసు ఆదిలక్ష్మి, బొమ్మల కోటేశ్వరి, గ్రంథాలయ సిబ్బంది, పాఠకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి మాట్లాడుతూ డా.రాజేంద్ర ప్రసాద్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది కె.సంపూర్ణమ్మ, జి.శాంసన్, టి.కృష్ణవేణి, పి.ఇమ్మానుయేలు, యస్.అనిల్ బాబు, వై.మృదుల్ కుమార్, పాఠకులు పాల్గొన్నారు.

## విద్యార్థిని అభినందించిన డీఈవో



బాపట్ల, మేజర్‌న్యూస్: జాతీయస్థాయి వన్య ప్రాణి వారోత్సవాల సందర్భంగా కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ న్యూఢిల్లీ వారు ఆన్లైన్లో నిర్వహించిన క్విజ్ పోటీలలో జాతీయ స్థాయిలో తృతీయ స్థానం పొంది కొండ మంజులూరు హైస్కూల్ విద్యార్థిని బి వేదశ్రీ జిల్లాకు మంచి పేరు తెచ్చి పెట్టిందని బాపట్ల డీఈఓ పురుషోత్తం ఒక ప్రకటనలో తెలిపారు. అక్టోబర్ ఐదు జాతీయ వన్యప్రాణ దినోత్సవ సందర్భంగా నిర్వహించిన క్విజ్ పోటీలో వేదశ్రీ జాతీయ స్థాయి లో తృతీయ బహుమతి సాధించడం గర్వ కారణం అన్నారు.పాఠశాల ప్రధానోపా ధ్యాయు రాలు ఐ.అనిత, విద్యార్థి బి. వేదశ్రీ, ఉపాధ్యాయ బృందాన్ని జిల్లా డీఈవో పురుషోత్తం, పర్చూరు ఉప విద్యా శాఖ అధికారి అబ్బరాజు శ్రీనివాసరావు, జిల్లా సైన్స్ అధికారి సాదిక్ మహమ్మద్ తదితరులు అభినందించారు.

## బాపట్ల బీజేపీలో సంబరాలు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: భాజపా యువ మోర్చ కేక్ కటింగ్ విశాఖ రైల్వే జోన్ కి స్థలాన్ని వందల కోట్ల నిధులు సమకూర్చినందుకు, హైడ్రోజన్ ట్రైన్ ట్రైల్ని విజయవంతం గా పూర్తి చేసినందుకు, మహారాష్ట్రలో అన్ని నియోజకవర్గాల్లో మహా యుతి అభ్యర్థులు విజయం సాధించినందుకు బాణసంచా కాల్చి కేక్ కట్ చేసి భాజపా యువ మోర్చా అధ్యక్షులు నాళం నరేష్ జి.బి.సి రోడ్డులో పోలేరమ్మ గుడి దగ్గర మంగళవారం నిర్వహించారు. పట్టణ అధ్యక్షుడు మామిడి రమేష్, బాబు నాగేంద్ర, బొమ్మిశెట్టి ప్రసాద్, ఇమ్మడిశెట్టి రాము, మువ్వల శ్రీనివాస్, వీర్రాజు, ఎర్రంశెట్టి సుభాష్ పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాలను సందర్శించిన సిడిపిఓ



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలో ఎడ్లూరుపాడు గ్రామంలో ఉన్న అంగన్వాడి 1 అంగన్వాడి టు సెంటర్లను మంగళవారం టంగుటూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి కే మల్లేశ్వరి కేంద్రాలపై పర్యవేక్షించారు. దీంతో కేంద్రాల్లో పిల్లలు ఐదుగురు చొప్పున ఉండటం ఇంకా పిల్లలు సంఖ్య ఇంతేనా ఇంకా పెరగరా గ్రామంలో పిల్లలు లేరా గ్రామాల్లో వెళ్ళారా వెళ్లలేదా వెళితే పిల్లల సంఖ్య ఇంతేనా చెప్పండి మీరే చెప్పండి లేకపోతే నేను చెప్పింది వినండి అంటూ కార్యకర్తలకు ప్రశ్నించారు. దీంతో వారి వద్ద సరైన సమాధానం లేకపోయింది. అయితే పిల్లలు లేని వాస్తమని చాలా మంది పిల్లలను ప్రైవేట్ పాఠశాలకు పంపిస్తున్నారని కార్యకర్తలు అధికారి దృష్టికి చెప్పటంతో దీంతో సిడిపిఓ నాకు కహానీలు చెప్పకండి ఎప్పుడొచ్చినా పిల్లలు ఇంతేనా పిల్లలు సంఖ్య పెంచరా అంటూ ఆమె ఆవేదన మాట్లాడారు. అయితే కనీసం ప్రభుత్వం నుంచి తీసుకుంటున్న జీతాన్ని కూడా న్యాయం చేయాలి అంటూ టిడిపి సమాధానం ఇచ్చారు. గతంలో కూడా పిల్లలు శాతం ఇలానే ఉన్నారని ఇంకా పెంచేందుకు కార్యకర్తలు మనసు పెట్టడం లేదా ఆరా తీశారు. ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాలకు కావలసిన మౌలిక సదుపాయాలు, పరికరాలు, పిల్లలకు మధ్యాహ్నం భోజనాలు మెనూ ప్రకారం వడ్డిస్తున్నారని విషయాన్ని కూడా మరోసారి గుర్తు చేశారు. ఇప్పటికైనా కార్యకర్తలు, ఆయాలు కలిసిమెలిసి గ్రామాల్లో చిన్నపిల్లలు గుర్తించి అంగన్వాడి కేంద్రంకు, తల్లిదండ్రులను నమ్మకం కలిగించే విధంగా పిల్లల సంఖ్య పెంచాలని సిడిపిఓ వెల్లడించారు. తక్కువగా ఉందని మిగిలిన పౌష్టికాహార రికార్డులు, కార్యకర్త రికార్డులు సంతృప్తికరంగా ఉందన్నారు. సిడిపిఓ వెంట కామేపల్లి సెక్టార్ సూపర్వైజర్ ఎల్.విజయ, కార్యకర్తలు యశోద శ్యామల పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం



కొండేపి, మేజర్‌న్యూస్: మండల కేంద్రం అయినటువంటి కొండేపిలో మంగళవారం ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవంను పండుగ వాతావరణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు యంఇఓ సురేఖ అద్యక్షత వహించారు. ఐఇ కోఆర్డినేటర్ రమేష్ ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం సిడబ్ల్యుఎస్ఎన్ విద్యార్థులకు వివిధ రకాల అలవెన్స్ ఉపకార వేతనాలు అందించడం జరుగుతుందన్నారు. వాటిని అర్హులందరూ పొందాలని సూచించారు. అదేవిధంగా ఎంపీడీవో రామాంజనేయులు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు నెలకి 6000 రూపాయలు పెన్షన్ రూపంలో అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమానికి భోజనం గత పది సంవత్సరాలుగా కోనంనేని శంకర్ వాసంతి దంపతులు అభినయ రెస్టారెంట్ కొండేపివారు అలాగే బహుమతులు లేళ్ల శ్రీను సంపూర్ణ దంపతులు పండ్లు, బాదంపాలు అందించిన దాతలు ఎస్కె ఖాయిషా శిరియా సహాయ సహకారాలు అందించారు. ఈ కార్యక్రమం నందు ఎంఈఓ రామారావు, సిడిపిఓ మాధవి లత, ఫిజియోథెరపీ రాజేశ్వరి, ప్రత్యేక విద్య ఉపాధ్యాయులు ఎన్.మల్లికార్జునరావు, హనుమంతరావు జ్యోతి (సిడబ్ల్యుఎస్ఎన్) ప్రత్యేక అవసరాలు విద్యార్థులు 30 మంది తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో రెవెన్యూ సదస్సులు జయప్రదంగా జరగాలి: కలెక్టర్

బాపట్ల మేజర్ న్యూస్: రెవిన్యూ సదస్సులు డిసెంబర్ 9 నుంచి జనవరి 5వ తేదీ వరకు జరుగుతాయని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. రెవిన్యూ అంశాలపై తహసిల్దార్లతో మంగళవారం స్థానిక కలెక్టరేట్ నుంచి ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. రెవెన్యూ సదస్సులు బాపట్ల జిల్లాలో జయప్రదంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. రెవిన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో తప్పనిసరిగా పర్యటించాలన్నారు. చిత్తశుద్ధితో పని చేయాలన్నారు. సమన్వయంతో పనిచేసినప్పుడే ప్రభుత్వ లక్ష్యాలను చేరుకోగలమన్నారు. ఎట్టి పరిస్థితుల్లో అధికారులు నిర్లిప్తంగా ఉండరాదన్నారు. రెవిన్యూ దస్త్రాలలో వివరాలు లేవని ప్రజలను వెనుకకు పంపడం ఏమిటని, వాటిపై వస్తున్న ఫిర్యాదులను పరిష్కరించాలన్నారు. నిషేధిత భూముల జాబితా నుంచి తొలగించిన భూములను తహసిల్దార్లు పునఃపరిశీలన చేయాలన్నారు. వారంలోగా దస్త్రాలన్నీ పరిశీలించి నివేదిక పంపాలన్నారు. వాటి పర్యవ స్థానాలను ముందస్తుగా గుర్తించి చర్యలు తీసుకోవాలన్నారు. పీజీఆర్ఎస్ లో అర్జీల పరిశీలన పక్కాగా ఉండాలి. నాణ్యతతో పరిష్కరించకపోవడం తోనే అర్జీలు పునరావృతం అవుతున్నాయి. బాధితులకు న్యాయం చేయడమే లక్ష్యంతో అధికారులు పనిచేయాలి.శాసనమండలి ఎన్నికల నిర్వహణకు అధికారులు చర్యలు తీసుకోవాలి. ఇప్పటివరకు 3,868 అర్జీలు నమోదయ్యాయి. ఐదవ తేదీ లోగా వాటిని పరిష్కరించాలి. సంక్షిప్త సవరణ ఓటర్ల జాబితా కొరకు 5,843 అర్జీలు వచ్చాయని వాటిని తక్షణమే పరిష్కరించాలి. నీటి సంఘాల ఎన్నికలకు డిసెంబర్ 5వ తేదీన ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చెయ్యాలి. భూముల రీ సర్వేలో అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రారంభించాలన్నారు. నిషేధిత భూముల జాబితా నుంచి తొలగించిన భూముల వివరాలను ఆన్ లైన్ లో నిక్షిప్తం చేయాలని జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. 3,900 ఎకరాల భూముల వివరాలు ప్రాధాన్యత క్రమంలో అప్లోడ్ చేయాలన్నారు. రైతుల నుంచి నీటి తీరువా పన్నులు వసూలు చేయాల న్నారు. జిల్లాలో ఖాతాదారులు, డిమాండ్ వివరాలను వీఆ ర్వో లాగిన్ లలో నిక్షిప్తం చేయాలన్నారు. ఇప్పటివరకు జరిగిన పురోగతిపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లా రెవెన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, ఆర్డీవోలు, అన్ని మం డలాల నుంచి రెవిన్యూ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు పంట బీమాపై అవగాహన



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని కొత్తపేట-2 రైతు సేవా కేంద్రంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ప్రతి రైతు తమ పంటకు పీఎంఎఫ్ బివై ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లించి ఇన్సూరెన్స్ చేయించడం ద్వారా ప్రకృతి వైపరీత్యాల సమయంలో రైతు పంట బీమా క్లెయిమ్ చేసుకోవచ్చని అదేవిధంగా వరికి ఎకరాకు 232 రూపాయలు మినుము, వేరుశనగకు ఎకరాకు 64 రూపాయలు, మొక్కజొన్నకి ఎకరాకు 105 రూపాయలు ప్రీమియం కట్టుకోవాలని తెలియజేయడం జరిగింది అదేవిధంగా ధాన్యం కొనుగోలు కూడా రైతు సేవ కేంద్రాల్లో ప్రభుత్వ మద్దతు ధరతో కొనుగోలు చేసుకోవచ్చును అని తెలియ చేశారు. అదేవిధంగా డిఆర్సి నుంచి విజయనిర్మల మాట్లాడుతూ అధికంగా రసాయన మందులు పురుగు మందు లు వాడకుండా పచ్చిరొట్ట పైరును వేసుకోవాలని భూసార పరీక్షలు చేసుకో వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఓ కాశీ విశ్వనాథ్ మాట్లాడుతూ ప్రతి రైతు ఈ-క్రాప్ బుకింగ్ చేసుకోవాలని తెలియచేశారు. రైతులు, ఏపి సిఎన్ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

## దివ్యాంగులను అందరితో సమానంగా చూడాలి: ఎంఈఓ



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: సమాజంలో దివ్యాంగులను కూడా ప్రజలు మనలో ఒకరిగా వాళ్లని సమానంగా చూడాలని మండల విద్యాశాఖ అధికారి బి.నాగేంద్ర పేర్కొన్నారు. మంగళవారం జరుగుమల్లిలో దివ్యాంగుల దినోత్సవం వేడుకలు ఐ కోఆర్డినేటర్ సంజీవరావు ఆధ్వర్యంలో చేపట్టారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి బి.నాగేంద్ర పాల్గొన్నారు. ప్రతి ఏడాది డిసెంబర్ 3న దివ్యాంగుల దినోత్సవం అనేది గుర్తుకొస్తుందని మరోసారి ఆయన తెలిపారు. అయితే వీలు అన్నిట్లో ముందడుగులో ఉండేందుకు ప్రభుత్వం వీళ్ళకి కావలసిన వసతులు కూడా మౌలిక సదుపాయాలు కూడా కల్పించినట్టు ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ప్రధానంగా వీళ్ళకి చిన్న చూపు ఎటువంటి పరిస్థితుల్లో చూడకూడదని మరోసారి గుర్తు చేశారు. మంగళవారం ఈ పాఠశాలలో దివ్యాంగులకు ఆటల పోటీలు నిర్వహించి ఈ పోటీలో గెలుపొందిన వారికి బహుమతులు కూడా అందజేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్ఎస్ఆర్ ఎంఈఓ 2 శ్రీనివాసులు, ఎంఐఎస్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

# యాజమాన్య పద్ధతులు ద్వారా అధిక దిగుబడులు



పంగులూరు, మేజర్‌న్యూస్: మండలంలోని కొండమూరు, జనకవరం గ్రామంలో మండల వ్యవసాయ అధికారి డి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ శాస్త్రవేత్త ఉప్పునీటి పరిశోధన స్థానం డాక్టర్ మృదుల ముఖ్యఅతిథిగా పాల్గొని మట్టి నమూనా సేకరణ విధానము, భూసార పరీక్షలు, సౌడు భూముల యాజమాన్య పద్ధతులు, నీటి పరీక్షలు, భూసార పరీక్షలు ఆధారంగా పంటల సాగు చేయడం వలన ఎరువులు పై పురుగు మందులపై పెట్టు అధిక ఖర్చులు తగ్గించుకోవచ్చని తెలిపారు. డాట్ సెంటర్ శాస్త్రవేత్త డాక్టర్ ఉష మాట్లాడుతూ శనగ పంటలు విత్తన శుద్ధి ప్రాముఖ్యత గురించి, విత్తన రకాల ఎంపిక గురించి మరియు తెగులు, పురుగుల యాజమాన్యం గురించి వివరించినారు. ఈ సమావేశంలో , సహాయ వ్యవసాయ సంచాలకులు రత్నకుమారి మాట్లాడుతూ రబీ కాలంలో పంట సాగు చేసిన ప్రతి రైతు పంటల భీమా తప్పక చేయించుకోవాలని, శాస్త్రవేత్తలు సూచన సలహా ప్రకారం పంటలు పండించడం వలన వృధా ఖర్చులు తగ్గించుకోవచ్చని అన్నారు. ప్రకృతి వ్యవసాయం వలన క్రిమిసంహారిక అవశేషాలు లేనటువంటి పంటలు పండించి అధిక రాబడిని పొందవచ్చని తెలిపారు . మార్టూరు వ్యవసాయ సంచాలకులు శ్రీనివాసరావు మాట్లాడుతూ రైతులు సాగు చేసిన ప్రతి పంట పంట నమోదు చేయించుకోవాలని భూసార పరీక్షల ఆధారంగా ఎరువులు వాడవలనని తెలిపారు. ఈ సమావేశానికి మండల వ్యవసాయ అధికారి డి .సుబ్బారెడ్డి అధ్యక్షత వహించి ప్రతి రైతు మేలైన యాజమాన్య పద్ధతులు పాటించవలసిందిగా కోరారు. ఈ సమావేశంలో కొండమూరు సర్పంచి శివమ్మ , నాయకులు నాలి అంజయ్య, జనకవరం రైతులు బాచిన హరిబాబు, గుర్రం వెంకట్రావు, వ్యవసాయ సహాయకులు దినేష్ మరియు నవనీత ఇతర రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ వికలాంగుల దినోత్సవ వేడుకలు



బాపట్ల జిల్లా చీరాల, మేజర్‌న్యూస్: వికలాంగులు సకలాంగులకు ఏమాత్రం తీసుపోరని అన్ని రంగాలలో వారు నేడు పోటీ పడుతున్న పరిస్థితి శుభపరిణామం అని పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు అన్నారు. చీరాల నియోజకవర్గ శాసన సభ్యులు మద్దులూరి మాలకొండయ్య ఆదేశానుసారం మంగళవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రపంచ వికలాంగుల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు నియోజకవర్గంలోని పలువురు దివ్యాంగ సోదరులు హాజరై కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసుకుని పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ సందర్భంగా బొందు గుర్రన్న, కూరాకుల అంకయ్య మాట్లాడుతూ వికలాంగత్వం మా శరీరానికె కానీ మా మనసులకు కాదు అని అన్నారు. సకలాంగులతో పాటు విద్య ఉపాధి ఉద్యోగ రంగాలలో పోటీపడే సత్తా మాకు ఉందన్నారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగ సోదరులు బొందు గుర్రన్న, వడ్లమూడి రవి, శాఖమూరి రమేష్, కూరాకుల అంకయ్య, గోపి, ప్రకాష్, రూబెన్ తెలుగుదేశం పార్టీ నాయకులు కౌత్రపు జనార్ధన్, నాగేశ్వరరావు, సుబ్బారావు, రవీంద్ర,ప్రసాద్,రామకృష్ణ ఏపీ మోడల్ స్కూల్ ఎస్ఎంసి కమిటీ చైర్మన్ దగ్గుబాటి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు క్విస్ కాలేజి ఎన్ఎస్ఎస్ విద్యార్థుల సాయం





ఒంగోలు, మేజర్‌న్యూస్: అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం మంగళవారం నిర్వహించారు. ప్రకాశం జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఒంగోలు నగరానికి చెందిన దివ్యాంగులు కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమానికి వచ్చిన దివ్యాంగులకు క్విస్ కాలేజి ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు సాయం చేశారు. వారు సభ స్థలానికి తీసుకొచ్చి, వారికి కావాల్సినవన్నీ అందించి సహాయంగా నిలబడ్డారు. దివ్యాంగులకు అవసరమైన వస్తువులను దగ్గరుండి సమకూర్చారు. ఈ సందర్భంగా క్విస్ కళాశాల ఎన్ ఎస్ఎస్ వాలంటీర్లను కలెక్టర్ అన్సారియా అభినందించారు.

ఇలాంటి మంచి కార్యక్రమాల్లో పాల్గొని అందరికీ మంచి చేయాలని ఆమె ఆకాంక్షించారు.

# తెలంగాణ ఎమ్మెల్యే వెంకటస్వామికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలపిన బిళ్లా చెన్నయ్య

ఒంగోలు, మేజర్‌న్యూస్ :

తెలంగాణ చెన్నూరు కాంగ్రెస్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామిని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు బిళ్లా చెన్నయ్య పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. హైదరాబాదులో వారి ఇంటి వద్దకు వెళ్లి పూల బోకే ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సత్కరించారు. బిళ్ళా చెన్నయ్యతో పాటు రాష్ట్రవైస్ ప్రెసిడెంట్ బత్తుల వెంకటరావు, మాల మహానాడు కార్యకర్తలు ఉన్నారు.



## భవిత పాఠశాలలో ఘనంగా అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం



పొదిలి, మేజర్ న్యూస్: స్థానిక భవిత ప్రత్యేక అవసరాలు గల పాఠశాలలో విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధులుగా పాల్గొన్న మానవతా స్వచ్ఛంద సేవ సంస్థ సభ్యులు, ఎంఈఓ శ్రీనివాసరెడ్డి, ఐసిడిఎస్ సిడిపిఓ సుధా మారుతి లు విద్యార్థులకు,వారి తల్లిదండ్రులకు వివిధ అంశాలపై అవగాహన కలిగించారు. భవిత పాఠశాలలో చదువుతున్న చిన్నారుల దివ్యాంగులకు అన్నదాన కార్యక్రమం మానవతా సేవా స్వచ్ఛంద సంస్థ సభ్యులు నిర్వహించారు. భవిత ప్రత్యేక అవసరాలు గల పాఠశాలకు ఏవైనా సమస్యలు ఉంటే పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు.విభిన్న ప్రతిభావంతులకు నిర్వహించిన ఆటల పోటీలో గెలుపొందిన దివ్యాంగులకు బహుమతులను ఎంఈఓ శ్రీనివాసరెడ్డి,సిడిపిఓ సుధా మారుతి మరియు మానవత సేవ స్వచ్ఛంద సంస్థ సభ్యులు అందజేశారు.ముఖ్య అతిథిగా ఎంఈఓ శ్రీనివాసరెడ్డి, సిడిపిఓ సుధా మారుతి,మానవత స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు పాల్గొని విభిన్న ప్రతిభావంతుల దినోత్సవ సందర్భంగా పలు అంశాలను దివ్యాంగుల విద్యార్థులకు, వారితల్లిదండ్రులకు అవగాహన కలిగించారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఎస్ నాగేశ్వరావు వరి కోటి శిరీష ఎలమంద రెడ్డి అశోక్ బీవీ రెడ్డి రోటి యస్థాన్ వై కిరణ్ మై పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎల్‌డిఎం రమేష్‌ను కలిసిన జగదీష్



ఒంగోలు, మేజర్‌న్యూస్ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగ యువతకు ఉపాధి నిమిత్తం బ్యాంకుల ద్వారా రుణాలను సద్వినియోగం చేసుకోవాలి లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రమేష్ సూచించారు. మంగళవారం విద్యార్థి జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు రాయపాటి జగదీష్ కలిశారు. పుష్ప గుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా నిరుద్యోగ యువతకు ఉపాధికి సంబంధించిన రుణాలను అందజేయాలని కోరారు. ఎల్‌డిఎంను కలిసిన వారిలో దళిత జాగృతి కోఆర్డినేటర్ రెబ్బవరపు ప్రేమ్ కుమార్, పిడిఎస్‌యు నాయకులు సూర్యా, కృష్ణ, జాన్సన్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ మోడల్ స్కూల్లో వరలు ఏర్పాటు



బాపట్ల జిల్లా చీరాల, మేజర్‌న్యూస్ : స్థానిక శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య ఆదేశాల మేరకు మంగళవారం చీరాల మండలం బుర్లవారి పాలెం గ్రామ పంచాయితీ పరిధి లో గల ఏపీ మోడల్ స్కూల్ ప్రధాన గేటు ముందు చెత్త చెదారం తీసివేయటం జరిగింది.ఈ సందర్భంగా ఏపీ మోడల్ స్కూల్ చైర్మన్ రాంబాబు మాట్లాడుతూ... చీరాల మండలం ఎంపీడీవో కి తెలియజేయడమైనదన్నారు.అనంతరం వారు సకాలంలో స్పందించి చెత్త వేయడానికి వరలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.రానున్న రోజుల్లో ఎమ్మెల్యే సహాయ సహకారాలతో ఏపీ మోడల్ స్కూల్ లో ఉన్న అసౌకర్యాలను ఇబ్బందికర పరిస్థితులను సరిచేసి విద్యార్థిని విద్యార్థులకు ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం విద్య అందించటానికి నావంతు కృషి చేస్తానని తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.